teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 286 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 25 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ముగిసిన కృష్ణానది యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

### హాజరైన రెండు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు

### జల వివాదాలు, కృష్ణా నీటి పంపకాలపై జరిగిన చర్చ




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): కృష్ణానది యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం ముగిసింది. కేఆర్ఎంబీ చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశానికి రెండు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు. జల వివాదాలు, కృష్ణా నీటి పంపకాలపై

మిగతా 2 లో

## బీఆర్ఎస్, బీజేపీ మధ్య జరిగిన

# చీకటి ఒప్పందం

### కెసిఆర్ కుటుంబం ఓటు వేయబోతున్నారా..?

### బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం మంచిర్యాలలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొని మాట్లాడారు.



మంచిర్యాల, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్ : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు. పట్టభద్రులైన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత వారి ఓటు ఎవరికీ వేయబోతున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య

మిగతా 2 లో

## విద్యుత్ ప్రైవేటీకరణను నిరసిస్తూ

# దేశవ్యాప్త సమ్మె

### జూన్ 26న సమ్మెకు జాతీయ సమన్వయ కమిటీ నిర్ణయం

పెద్ద ఎత్తున అవగాహన సదస్సులకు పిలుపు

సమస్యల పరిష్కారానికి డిమాండ్



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): దేశంలోని పలు రాష్ట్రాల్లో విద్యుత్ ప్రైవేటీకరణను నిరసిస్తూ జూన్ 26న దేశవ్యాప్త సమ్మె చేయాలని విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్ల జాతీయ సమన్వయ కమిటీ నిర్ణయించింది. దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేసేందుకు ఏప్రిల్, మే నెలల్లో దేశంలోని అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. ఉత్తరప్రదేశ్‌లో కొనసాగుతున్న ప్రైవేటీకరణ ప్రక్రియకు నిరసనగా ఎన్‌సీసీఓ ఈఈఈ జాతీయ ఆఫీస్ బేరర్లు యూపీలో నాలుగు పెద్ద ర్యాలీలు

మిగతా 2 లో



## పీపీపీ మోడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం

### పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని విమర్శించారు. ఫోబియా అంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. మైక్ పట్టగానే కేసీఆర్‌ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రేవంత్ రెడ్డికి రాదని విమర్శించారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి

మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు

### 317 జీవోపై ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రస్తావిస్తున్నారు

### స్థానికత్వం అంశం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంది

### కేంద్రానికి నివేదిస్తూ నివేదిక ఇవ్వబోతున్నట్లు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): 317 జీవో అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎక్స్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వం తెచ్చిన 317

మిగతా 2 లో






## మార్చి నుంచి ఆన్ లైన్‌లో కొత్త వాహన సేవలు

వెహికిల్ రిజిస్ట్రేషన్‌కు ఇక ఆఫీసుకు వెళ్లాల్సిన పని లేదు

ఇంట్లో నుంచే డ్రైవింగ్ లైసెన్స్ పొందవచ్చు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): వాహన డ్రైవింగ్ లైసెన్స్ పొందాలన్నా, కొత్త వెహికిల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నా ఇక నుంచి ట్రాన్స్‌పోర్టు ఆఫీసుకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంట్లో నుంచే డ్రైవింగ్ లైసెన్స్ పొందవచ్చు, వాహనం కోనుగోలు చేసిన షోరూం నుంచే వెహికిల్ రిజిస్ట్రేషన్

మిగతా 2 లో

## ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కీలక పరిణామం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని లేఖలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లతో పాటు కాలేజీ యాజమాన్యాలపై సర్కార్ నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. ఫీజు

మిగతా 2 లో



## ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

తెలుగు రాష్ట్రాల్లో ముగియనున్న 10 మంది పదవీకాలం

02

## మంత్రి కొండా నేతృత్వంలో వన్య ప్రాణుల సంరక్షణ బోర్డు 8వ సమావేశం

### మొబైల్ టవర్లు, ఇతర ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన మంత్రి

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో సచివాలయంలో రాష్ట్ర వన్య ప్రాణుల సంరక్షణ బోర్డు 8వ

మిగతా 2 లో





## రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

### కిసాన్ సమ్మాన్ నిధి యోజన 19వ విడత నిధుల విడుదల

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): దేశంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 19వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. బీహార్‌లోని భాగల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన

మిగతా 2 లో

## విడుదలకానున్న లా సెట్, పీజీఎల్ సెట్, ఈసెట్‌లు

### మార్చి 1న స్వీకరించునున్న లాసెట్, పీజీఎల్ సెట్ దరఖాస్తులు




హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో వివిధ విద్యా సంస్థలతో పాటు యూనివర్సిటీల్లో సీట్లను కేటాయించేందుకు గాను ప్రభుత్వం లా సెట్,

మిగతా 2 లో



## ఎస్ఎల్ బీసీ టన్నెల్ ప్రమాదంపై ప్రభుత్వమే రాజకీయం

### బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ఎస్ఎల్ బీసీ టన్నెల్ ప్రమాదంపై ప్రభుత్వమే రాజకీయం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 8 మంది

మిగతా 2 లో



02

## ఎంపీ ఆర్. కృష్ణయ్య మాటలు పట్టించుకోవద్దు

బీసీ నాయకులందరూ ఆయనను బహిష్కరించాలి

ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏపాల్

# విద్యుత్ ప్రైవేటీకరణను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మె



మొదటి పేజీ తరువాయి

నిర్వహించనున్నారు. ఇందుకు అనుగుణంగా జూన్ 26న సమ్మె చేయడంతో పాటు అఖిల భారత కార్మిక సంఘాలు నిర్ణయించిన రోజున వారితో పాటు దేశంలోని విద్యుత్ ఉద్యోగులు సమ్మె చేయాలని కూడా సమన్వయ కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 24న నాగ్‌పూర్‌లో జరిగిన విద్యుత్ ఉద్యోగులు ఇంజనీర్ల జాతీయ సమన్వయ కమిటీ జాతీయ సదస్సులో ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ చైర్మన్ శైలేంద్ర దూబే, సెక్రటరీ జనరల్ పి రత్నాకర్ రావు తదితరులు ప్రధానంగా ప్రసంగించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్ల సంఘాల నాయకులు జాతీయ సదస్సుకు హాజరయ్యారు. తెలంగాణ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ పి.సదానందం, టిజిపిఇఎ అధ్యక్షుడు పి.రత్నాకర్ రావుతో పాటు ఎఐపిఇఎఫ్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కె.అంజయ్య. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ (1104) అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సాయిబాబా పాల్గొన్నారు. కాగా, ఈ సమావేశంలో విద్యుత్ ప్రైవేటీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు కలిసి దేశవ్యాప్త సమ్మెకు దిగాల్సి వస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్‌చేస్తూ విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్ల జాతీయ సమన్వయ కమిటీ సమావేశంలో తీర్మానించినట్లు శైలేంద్ర దూబే, రత్నాకర్‌రావులు ఒక ప్రకటనలో తెలిపారు.



## బీఆర్ఎస్, బీజేపీ మధ్య జరిగిన చీకటి ఒప్పందం

మొదటి పేజీ తరువాయి



జరిగిన చీకటి ఒప్పందంలో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను నిలబెట్టలేదని అన్నారు. అంతర్గతంగా బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి వేయించేలా కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టింది. ప్రభుత్వానికి, పట్టభద్రులకు వారిధిగా ఉంటారనే నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు, కుతంత్రాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలహీన పర్చాలని ప్రయత్నిస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని, కేసీఆర్ అందుకే ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా తెచ్చుకున్న బీఆర్ఎస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులే లేకుండా పోయారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో పోటీ చేయని పార్టీకి రాజకీయ పార్టీ అని చెప్పుకునే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమాన్ని పట్టభద్రులు ముందుండి నడిపారు. జాగ్రత్తగా ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓటు వేయాలని పట్టభద్రులకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అధికారలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక కార్యక్రమాలు చేశామని ఒక్క ఏడాదిలో 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే అని అన్నారు. తాము చెప్పేది నిజమని నిర్ధారించుకున్న తర్వాతనే మాకు ఓటు వేయండి అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు

మొదటి పేజీ తరువాయి

జీవోపై బండి సంజయ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రస్తావిస్తున్నారని మంత్రి అన్నారు. 317 జీవో సబ్ కమిటీ సభ్యుడిగా ఇప్పటికే స్పౌజ్ కేసులు గానీ, హెల్త్, మ్యూచువల్‌కి సంబంధించిన వారిని ట్రాన్స్ఫర్ చేసినట్లు స్పష్టం చేశారు. స్థానికత్వం అంశం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని, దానికి సంబంధించి రాబోయే శాసనసభ సమావేశాల్లో ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తూ జోనల్ మార్పులకు సంబంధించి నివేదిక ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు, నిరుద్యోగులరా ఇది కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత అని తెలియజేశారు. 317 సమస్య పరిష్కారం చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చామని గుర్తుకు చేశారు. జీవో విషయంలో ఈ రోజు కూడా మా మీద విశ్వాసం ఉంచండని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే దాని మీద మంత్రి దామోదర రాజనర్సింహ నాయకత్వంలో శ్రీధర్ బాబు, నేను 317 జీవో పైన అనేక సమావేశాలు ఏర్పాటు చేసినట్లు గుర్తుకు చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మా బాధ్యత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి సున్నితమైన అంశాన్ని ఎన్నికల్లో రాజకీయాలకు ఉపయోగించుకోవడం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారంలో ఉన్నాం మా బాధ్యత ఎట్టి పరిస్థితుల్లో మీకు అనుకూలంగా ఉండేలా చేసేలా బాధ్యత మాది అని వెల్లడించారు.

## మంత్రి కొండా నేతృత్వంలో వన్య ప్రాణుల సంరక్షణ బోర్డు 8వ సమావేశం

మొదటి పేజీ తరువాయి

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అటవీ ప్రాంతాల్లో నిర్మించాలని ప్రతిపాదించిన నాలుగు మొబైల్ టవర్లు, ఇతర ప్రతిపాదనలకు మంత్రి సానుకూలంగా స్పందించారు. కవాల్ టైగర్ రిజర్వు యొక్క బఫర్ ఏరియాలో పంచాయతీ రోడ్ల నిర్మాణం కోసం సవరించిన ప్రతిపాదనలు ఆమోదం తెలిపారు. బీఎస్ఎన్ఎల్ 4జీ మొబైల్ సెల్ ఫోన్ టవర్లు అంశంలో ఈ ఐదు ప్రతిపాదనపై ఈ సమావేశంలో కీలకంగా చర్చించారు. గిరిజనుల తరలింపు ఎలా చేస్తున్నారో ఈ సందర్భంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారిని వేరే ప్రాంతాలకు తరలిస్తే 1/70 కింద కలిగే ప్రయోజిత ప్రాంతాలకు తరలిస్తున్నారా? లేదా? అని ప్రశ్నించారు. సంబంధిత చట్ట ప్రయోజిత ప్రాంతంలోకే తరలిస్తున్నట్టు అధికారులు వివరించారు. అటవీ ప్రాంతాల్లో వన్య ప్రాణాలను రక్షించే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాత్రిపూట హెవీ వెహికిల్స్‌ను అటవీ రోడ్ల నుంచి అనుమతి ఇవ్వొద్దని సూచించారు. నియమ నిబంధనలు అధ్యయనం చేసి, వాహనాల రాకపోకల సమాయపాలనపై నిబంధలు అవసరం అయితే సవరించాలని మంత్రి సలహా ఇచ్చారు. పరిశీలిస్తామని అటవీ, పర్యావరణ శాఖ అధికారులు మంత్రికి బదులు చెప్పారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి

రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం మూలంగా కాలేజీల మూసివేతకు యాజమాన్యాలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. దాంతో విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని వెల్లడించారు. గతేడాది ఎనిమిది వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్ అవుతున్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా రూ.11 వేల కోట్ల వరకు చెల్లించాలి. కానీ ఇప్పటివరకు చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి మండిపడ్డారు. 14 నెలల కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరని అన్నారు. అన్ని వర్గాలను రేవంత్ ప్రభుత్వం వేధిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఉద్దేశపూర్వకంగానే నీరుగారు-స్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారు. ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని మండిపడ్డారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వడం లేదు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వడం లేదు. అందరికీ 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ అందడం లేదు. ఇందిరమ్మ ఇళ్లు లేవు. హైడ్రా పేరుతో ఉన్న ఇళ్లను కూల్చుతున్నారు. ఇలా చెప్పుకుంటే విధ్వంసం తప్ప కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని సీరియస్ అయ్యారు. ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరి సరైందని కాదని అన్నారు.

## ఎస్ఎల్ బీసీ టన్నెల్ ప్రమాదంపై "ప్రభుత్వమే" రాజకీయం

మొదటి పేజీ తరువాయి

ప్రాణాల కంటే ఎన్నికలే ఈ సీఎంకు ఎక్కువయ్యాయని అన్నారు. ప్రమాదం జరిగి మూడు రోజులవుతున్న రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లలేదని హెలికాప్టర్ లో సీఎం ఎన్నికల ప్రచారానికి వెళ్తే హెలికాప్టర్ లేదని ఇరిగేషన్ మంత్రి ఇంట్లో ఉన్నారని ఎద్దేవా చేశారు. రెస్క్యూ ఆపరేషన్ కంటే ఈ సీఎంకు ఎమ్మెల్సీ ఎన్నికలు ఎక్కువయ్యాయన్నారు. సోమవారం ఓ మీడియా చానల్ తో మాట్లాడిన హరీశ్ రావు. ఈ ఘటన చాలా దురదృష్టకరం అని ఎస్ఎల్ బీసీ సొరంగం వద్ద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం అయిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు ఖండించారు. సరైన జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం, కాంగ్రెస్ తొందరపాటు వల్లే ఈ ప్రమాదం సంభవించిందన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో మూడు ప్రాజెక్టుల్లో ప్రమాదాలు జరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కంటే రూ.600 కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఎస్ఎల్ బీసీ కోసం ఖర్చు చేసిందన్నారు. మేడిగడ్డలో ఒక పిల్లర్ కుంగుబాటుకు గురైతే ఇదేదో భారీ అవినీతి అని విమర్శించారు. ఇప్పుడు ఎస్ఎల్ బీసీ టన్నెల్ కూలిపోతే ఇది మానవ తప్పిదం కాదు ప్రకృతి వైపరీత్యం అని మాట్లాడుతున్నారు. మీకైతే ఓ నీతి మాకైతే మరో నీతా అని కాంగ్రెస్ ను ప్రశ్నించారు. కాళేశ్వరంలో ఒక్క పిల్లర్ కూలితే హడావుడిగా ఎన్డీఎస్ఏ బృందాన్ని పంపిన కేంద్ర ప్రభుత్వం ఎస్ఎల్ బీసీ పై ఎంక్వైరీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

## పీపీపీ మోడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి



నిజామాబాద్ వెళ్లారని ధ్వజమెత్తారు. సోమవారం మహబూబాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడారు. కొంతమంది రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పదిశాతం సర్కార్ అని పిలుస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు.

**ఆ పనులను నిలిపివేసింది**

పలాన చోట పర్సెంటేజీ ఇస్తే పని చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన జరగడం లేదని మండిపడ్డారు. మహిళలకు రూ,. 2500 ఇవ్వలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. పీఆర్ స్టంట్ల మీద ఉన్న సోయి ప్రజలకు పనిచేయడంలో లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేయవద్దని చెప్పారు.బస్సుల సంఖ్య పెంచాలి. అప్పుడే మహిళలతో పాటు అందరికీ సీట్లు దొరుకుతాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మొదలుపెట్టిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.కేవలం రాజకీయం తప్ప పరిపాలనపై రేవంత్ సర్కారుకు దృష్టి లేదని చెప్పారు. మిర్చి రైతులు కన్నీరు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు.

**రేవంత్‌కు ఆ మాత్రం సోయి లేదు.**

ఏపీలో ఇదే పరిస్థితి ఏర్పడితే మద్దతు ధర కోసం సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తుచేశారు. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆ మాత్రం సోయి ఎందుకు లేదని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ సొరంగం కూలిపోతే దాన్ని సందర్శించే సోయి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని ఆగ్రహించారు. ప్రజలకు ఏం చేశారని ప్రచారం చేయడానికి వెళ్లారని నిలదీశారు. రైతు రుణమాఫీ ఎవరికీ పూర్తిగా కాలేదని చెప్పారు. రైతు భరోసా గ్రామాల్లో చాలా మందికి రాలేదని చెప్పుకొచ్చారు. రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వాపోయారు. క్వింటా మిర్చికి రూ .25 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చినప్పుడు చేస్తామన్న సాయాన్ని కూడా రేవంత్ ప్రభుత్వం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరద బాధితులకు సీఎం రేవంత్ రెడ్డి ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. వరదలొచ్చినా, కన్నీళ్లిచ్చినా, కష్టాలొచ్చినా అండగా ఉండేది గులాబీ జెండానే అని ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో మంజూరైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని కవిత డిమాండ్ చేశారు.

## మార్చి నుంచి ఆన్ లైన్‌లో కొత్త వాహన సేవలు




మొదటి పేజీ తరువాయి

చేయించుకోవచ్చు. మార్చి మొదటి వారం నుంచి ఆన్ లైన్‌లో ఈ సేవలు రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. మొదట సికింద్రాబాద్ ఆర్టీఏ ఆఫీసులో ఈ సేవలను ప్రయోగాత్మకంగా అందించనున్నారు. తర్వాత దశలవారీగా అన్ని జిల్లాల్లోని ఆర్టీఏ ఆఫీసుల్లో విస్తరించేందుకు రవాణా శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'వాహన్', 'సారథి' పోర్టల్‌లతో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానం కావడంతో తెలంగాణలో ఈ ఆన్ లైన్ ప్రక్రియ అందుబాటులోకి రానుంది. కేంద్ర రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల శాఖ గతంలోనే దేశవ్యాప్తంగా ఆన్ లైన్ విధానానికి శ్రీకారం చుట్టింది. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం కాకుండా దేశంలోని అన్ని వాహనాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఒకేచోట ఉంచేందుకు వీలుగా ఈ పోర్టల్‌ను రూపొందించింది. అదే వాహన్, సారథి పోర్టల్‌లు. నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ద్వారా అన్ని రాష్ట్రాల వాహనాల సమాచార బదిలీ ప్రక్రియ ఈ పోర్టల్‌ల ద్వారా సాఫీగా సాగనుంది. దీంతో వివిధ అవసరాల కోసం వాహనాదారులు ఆర్టీఏ ఆఫీసులకు వెళ్లకుండా ఆన్ లైన్‌లోనే తమ పనులు చేసుకునేందుకు ప్రవేశపెట్టిన ఈ పోర్టల్‌లో చేరాలని అన్ని రాష్ట్రాలను సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశించింది. 2016లో అమల్లోకి వచ్చిన ఈ పోర్టల్‌తో దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అనుసంధానమై ఆన్ లైన్ విధానంలోనే సేవలు అందిస్తున్నాయి. అయితే ఒక్క తెలంగాణ మాత్రం ఈ పోర్టల్‌లో చేరలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేంద్రం పోర్టల్‌లో చేరేందుకు ముందుకు వచ్చింది. దీంతో ఇప్పుడు మన రాష్ట్రంలోనూ ఆన్ లైన్‌లో రవాణా శాఖకు సంబంధించిన అన్ని పనులను ఇంటి నుంచే చేసుకోవచ్చని ఆర్టీఏ అధికారులు చెప్తున్నారు.

కేంద్రం అమలు చేస్తున్న రెండు రకాల పోర్టల్‌లో వాహన్ మొదటిది కాగా సారథి రెండోది. వాహన్ పోర్టల్ ద్వారా వెహికిల్స్ రిజిస్ట్రేషన్లు, ఇతర ప్రాంతాలకు వాహనాల బదిలీ, యజమానుల పేరు మార్పు వంటివి ఆన్ లైన్‌లోనే చేసుకోవచ్చు. కొత్తగా వెహికిల్ కొనుగోలు చేస్తే, సంబంధిత షోరూంలోనే రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. ఆర్టీఏ ఆఫీసుకు వెళ్లాల్సిన అవసరం ఇక ఉండదని ట్రాన్స్‌పోర్టు అధికారులు అంటున్నారు. రెండో పోర్టల్ సారథి ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ పొందవచ్చు. గడువు ముగిసిన లైసెన్స్‌ను ఆన్ లైన్ లోనే రెన్యువల్ చేసుకోవచ్చు. కాగా డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ, వాహన రిజిస్ట్రేషన్ లో ఇంతకాలం జరుగుతున్న పలు అవినీతి, అక్రమాలకు ఈ పోర్టల్స్ తో ఇక చెక్ పడనుంది.

## ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసింది. తెలంగాణ, ఏపీలో ఐదుగురు చొప్పున మొత్తం 10 మంది పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్‌ల పదవీకాలం ముగియనుంది. ఏపీలో పదవీకాలం ముగిసే వారిలో యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు, దువ్వారపు రామారావులు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఎన్నికల సంఘం మార్చి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనుంది. మార్చి 10 నామినేషన్ల ప్రక్రియ,మార్చి 11 నామినేషన్ల పరిశీలన,మార్చి 13 నామినేషన్ల ఉపసంహరణ ఉండనుంది. మార్చి 20న పోలింగ్ అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## ఎంపీ ఆర్. కృష్ణయ్య మాటలు పట్టించుకోవద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, బీజేపీ రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య మాటలు ఎవరూ పట్టించుకోవద్దని ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏపాల్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక వీడియో విడుదల చేశారు. బీసీ నాయకులందరూ ఆయనను బహిష్కరించాలని తెలిపారు. ముందు కాంగ్రెస్, తర్వాత టీడీపీ, ఆ తర్వాత వైసీపీ ఇప్పుడు బీజేపీ ఎవరు ఆయనకు రాజ్యసభ ఇచ్చి వంద, వేయి కోట్లు ఇస్తే ఆ పార్టీకి మద్దతుగా తిరుగుతాడని ఆరోపించారు. 80 ఏళ్ల ముసలోడికి ఇవన్నీ అవసరమా.. సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీలకు రాజ్యాధికారం తేవాలని అనేక సార్లు తనతో కలిసినట్లు గుర్తుకు చేశారు. 60 శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారం లేదు 3 శాతం ఉన్న పాలన చేస్తున్నారు. మేము బీసీలము బిచ్చగాళ్లమా.. అని ఆర్. కృష్ణయ్య అన్నారని వివరించారు. ఇప్పుడు ఆయన బిచ్చగాడు అయిపోలేదా.. అని, కృష్ణయ్యతో పాటు ఆయన వెంట ఉండే అనేక బీసీ నాయకులు బిచ్చగాళ్లు అయిపోయారని విమర్శించారు. బీసీ నాయకులారా.. బయటకు రండి. 60 శాతం ఉన్న మనం రాజ్యాధికారం తీసుకరావడానికి ప్రయత్నం చేద్దాం ఆర్. కృష్ణయ్యను బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

## రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

మొదటి పేజీ తరువాయి

భారీ సభలో అభివృద్ధి ప్రాజెక్టులు, 19వ విడుత నిధులను ప్రధాని మోడీ బటన్ నొక్కి ప్రారంభించారు. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న 9.80 కోట్ల మంది చిన్న, మధ్య తరహా రైతులకు నేరుగా ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధిని రూ.2 వేలు జమవుతాయి. 19వ విడతలో దాదాపు 9.80 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు దాదాపు రూ.22 వేల కోట్లు బదిలీ చేయబడుతాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీతో పాటు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సభలో ప్రధాని మోడీ, బీహార్ సీఎం నితీశ్ కుమార్ నవ్వుతూ మాట్లాడుకోవడం అందరినీ ఆకర్షించింది. సభకు హాజరయ్యే ముందు భాగల్‌పూర్‌లో ప్రధాని మోడీ రోడ్ షో నిర్వహించారు. కాగా, ఈ పథకం కింద రూ.2 వేలు చొప్పున 3 దఫాలుగా రూ.6 వేలు ఒక్కో రైతుకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తున్న విషయం తెలిసిందే. 2019లో ప్రారంభం అయిన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 18 విడతల్లో రూ.3.46 లక్షల కోట్లు రైతుల అకౌంట్లలో కేంద్రం జమ చేసింది.

## విడుదలకానున్న లా సెట్, పీజీఎల్ సెట్, ఈసెట్ లు

మొదటి పేజీ తరువాయి

పీజీఎల్ సెట్, ఈసెట్ నిర్వహిస్తుంది. కాగా ఈ మూడు సెట్లకు సంబంధించిన నోటిఫికేషన్‌లను నేడు విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నోటిఫికేషన్లకు సంబంధించిన షెడ్యూల్ ఈ విధంగా ఉంది. నేడు అఫీషియల్ నోటిఫికేషన్ విడుదల అవుతుంది. మార్చి 1 నుంచి లాసెట్, పీజీఎల్ సెట్ దరఖాస్తుల స్వీకరిస్తారు. అలాగే జరిమానాతో మే 25 వరకు దరఖాస్తుల స్వీకరణకు అవకాశం ఉంది. మే 20 నుంచి 25 వరకు దరఖాస్తుల సవరణకు అవకాశం కల్పించనున్నారు. అనంతరం ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్ల ను మే 30న విడుదల చేస్తారు. జూన్ 6న తెలంగాణలో లాసెట్, పీజీఎల్ సెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే మార్చి 3 నుంచి ఏప్రిల్ 19 వరకు ఈ సెట్ దరఖాస్తులు స్వీకరించనుండగా మే 12న తెలంగాణలో ఈ-సెట్ పరీక్ష జరగనుంది. ఈ మూడు పరీక్షల్లో మెరుగైన ర్యాంకు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు యూనివర్సిటీలలో సీట్లు కేటాయింపు ఉంటుంది. పేరుగాంచిన యూనివర్సిటీల్లో సీట్లు సాధించలనుకునే విద్యార్థులకు మూడు సెట్లు ఎంతో మంచి అవకాశం కల్పిస్తాయి. అయితే ప్రతి సంవత్సరం మే 25న లాసెట్ పరీక్షలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈ సారి మాత్రం జూన్ 6న లా సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

**ముగిసిన కృష్ణానది యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం**

చర్చించారు. ఇప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నదని, శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని తెలంగాణ కోరింది. నీటి అవసరాలపై ఇరు రాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలని కేఆర్ఎంబీ సూచించింది. సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు భేటీ అయ్యారు. జలసౌధలో విడిగా ఇరు రాష్ట్రాల ఈఎన్సీలు సమావేశమయ్యారు. బుధవారం కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం అయ్యే అవకాశం ఉంది.

## ఉస్మానియా యూనివర్సిటీలో ఏబీవీపీ ధర్నా

### ఫీజుల తగ్గింపుకు డిమాండ్ చేస్తూ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ముట్టడి

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): అఖిల భారతీ-య విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో పరీక్ష ఫీజుల తగ్గించాలని నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ పరిపాలన భవన్ ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగర కార్యదర్శి పృథ్వి తేజ మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర గల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో తెలంగాణలోని మారుమూల గ్రామాల నుండి వేలాది మంది పేద మధ్య తరగతి విద్యార్థులు ప్రతి సంవత్సరం మెరిట్ ఆధారంగా సీట్ సంపాదించి విద్య అభ్యాసం కొనసాగిస్తుంటే పరీక్ష ఫీజుల పేరు మీద, రీవాల్యుయేషన్ ఫీజుల పేరు మీద, సప్లిమెంటరీ పరీక్ష ఫీజుల పేరు మీద, పెనాల్టీ లతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పేరుకే ప్రభుత్వ యూనివర్సిటీ ఫీజులు మాత్రం ప్రైవేట్ యూనివర్సిటీని తలదన్నే రీతిలో తెలంగాణలో ఏ యూనివర్సిటీలో లేని విధంగా మూడింతలు విద్యార్థుల నుండి వేలాది రూపాయల పరీక్ష ఫీజులను వసూలు చేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తూంది. ఉస్మానియా యూనివర్సిటీ పరీక్ష ఫీజులను చూసుకుంటే ట్యూషన్ ఫీజులను మించిపోయేలా ఉండటం బాధాకరం. యూనివర్సిటీ అధికార యంత్రాంగం కేవలం ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్నట్టు స్పష్టంగా అర్థం అవుతుంది. విద్యార్థుల పరీక్ష ఫీజుల మీదనే యూనివర్సిటీ ఆధారపడి నడుస్తుంది అంటే ప్రభుత్వాల నుండి వచ్చే నిధులను తేవడంలో అధికారులు విఫలం అయ్యారని ఎబివిపి భావిస్తుంది.




**డిమాండ్స్ :**

1. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పరీక్ష ఫీజులను తగ్గించాలి
2. పరీక్ష నిర్వహణకు ఎంత ఖర్చు అవుతుందో అంతే విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజులను తీసుకోవాలి
3. విద్యార్థికి %చీ%ం4 అంటే కోర్సు పూర్తి అయినప్పటి నుండి నాల్గు సంవత్సరాల వరకు ఎలాంటి పెనాల్టీ లేకుండా పరీక్ష ఫీజు కట్టించుకొని పరీక్ష రాయనియాలి
4. రివాల్యుయేషన్ ఫలితాలు విడుదల చేశాకే సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

ఈ కార్యక్రమంలో సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ చింతకాయల ఝాన్సీ, స్టేట్ జాయింట్ సెక్రటరీ అలివెలి రాజు, విద్యానగర్ జిల్లా కన్వీనర్ హరి ప్రసాద్, ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు దృహన్, శివ శంకర్, విభాగ్ కన్వీనర్లు శ్రీనాథ్, శ్యామ్, సూర్య ప్రకాష్, సిటీ జాయింట్ సెక్రెటరీస్ భరత్, ఆదిత్య రాష్ట్ర కార్య సమితి సభ్యులు పూజిత్, మహేష్, కృష్ణ జిల్లా కన్వీనర్లు విక్రమ్, బాలకృష్ణ, నాగేష్, అఖిల్, చందు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటల సైలెన్స్ పీరియడ్

### జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటల సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. పోలింగ్ సందర్భంగా 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేది సాయంత్రం 4 గంటల వరకు 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని గుంపులుగా ఉండటం, ప్రచారం చేయడం నిషిద్ధమని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారం, బల్క్ ఎస్ఎంఎస్ లు పంపడం కూడా నిషేధమని తెలిపారు. తప్పకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించడం ప్రచారం చేయడం, అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం పటిష్టమైన నిఘా అమలు చేయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ లో ప్రచార కార్యక్రమాలు నిర్వహణకు వచ్చిన ఇతర జిల్లాల వ్యక్తులు జిల్లాలో ఉండొద్దని ఆయన స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి నిశిత పరిశీలన చేయాలని తెలిపారు. కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జిలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ కూడా నిషేధమని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తు.చ తప్పక పాటించాలని, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.
ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో కాటారం, భూపాలపల్లి డివిజన్ల పిఓ, ఎపిఓలకు రెండో విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ముందురోజే చేరుకుని ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎలక్షన్ సామగ్రిని పరిశీలించుకు పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. 26వ తేదీ ఉదయం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రి అందజేస్తామని తెలిపారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని, ఏదేని పొరపాటు జరిగితే ఎన్నికల సంగం ఆదేశాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డిఓ రవి, పిఓలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్హెచ్ఆర్సీ జిల్లా అధికార ప్రతినిధిగా కోల రాజేశం గౌడ్

### నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ళ భద్రయ్య



జగిత్యాల, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జగిత్యాల జిల్లా కమిటీ అధికార ప్రతినిధిగా కోల రాజేశం గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులు జారీ చేసినట్లు జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాసగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన రాజేశం గౌడ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని నీతి నిజాయితీతో నిర్వహిస్తానని, తనకు ఈ పదవి రావడానికి చేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధిగా కోల రాజేశం గౌడ్ నియామకంతో జిల్లాలో సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మేడారాన్ని సందర్శించిన ఎన్హెచ్ఆర్సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



తాడ్వాయి, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సుంకనపల్లి రాము దంపతులు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ తో ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క సారక్క దేవతా గద్దెలను దర్శించుకున్నారు. అనంతరం వారి కుమారునికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎన్ హెచ్ ఆర్ సి తాడ్వాయి మండల అధ్యక్షులు ఆలం శ్రీను వారికి స్వాగతం పలికారు. వారిని ఆలయ అధికారులు ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, అడ్వకేట్ రాము మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో మేడారం జాతర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక రిపోర్టును తయారు చేస్తున్నామని, ఈ విషయంలో మా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ప్రత్యేక ఫోకస్ చేశారని తెలిపారు.

### టిడబ్ల్యూ జెఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్

### టిడబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన




ములుగు, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యుఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ డిమాండ్ చేశారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఈవో అల్లం రాజకుమార్ కు సమస్యలతో కూడిన వివిధ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలబడే పాత్రికేయుల పరిస్థితి రాష్ట్రంలో దారుణంగా తయారైందని అన్నారు. ప్రతినిత్యం అనేక రకాల ఒడిదుడుకుల మధ్య వృత్తి బాధ్యతలను పాత్రికేయులు సాహసోపేతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా పాత్రికేయుల సమస్యలు అపరిష్కృతంగా ఉండిపోతున్నాయని అన్నారు. ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ దాటవేత ధోరణిని పాలకులు అవలంబిస్తున్నారని పేర్కొన్నారు.
ప్రభుత్వాలు హామీ ఇచ్చిన అంశాలను వెంటనే పరిగణలోకి తీసుకొని అమలుపరచాలని ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇళ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ దాఖల చేసి జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి లేకపోతే కొత్త విధానం ద్వారా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు పరచాలని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వైద్యం అందే విధంగా చర్యలు చేపడుతూ కాంట్రిబ్యూషన్ను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. నూతన అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఇప్పటికే రెండు పర్యాయములు వాయిదా వేయడం జరిగిందని అర్హులైన జర్నలిస్టులందరికీ నూతన అకటేషన్ కార్డులు ఇవ్వాలని పిడబ్ల్యూజేఎఫ్ తరఫున కోరుతున్నామని అన్నారు. పక్క రాష్ట్రాల మాదిరిగానే జర్నలిస్టులకు ప్రభుత్వ పెన్షన్ వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికడుతూ ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు రాత్రివేళ ఆఫీసు నుండి ఇంటికి ప్రయాణించేందుకు అవసరమైన ప్రయాణ ఏర్పాట్లను ప్రభుత్వం ఏర్పరచాలని అన్నారు. పలుచోట్ల జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పై నాయకులు కోర్టుకు వెళ్లడం జరిగిందని జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చి ఇన్న స్థలాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ, నాయకులు జలిగపు కిరణ్, గిరిజన జర్నలిస్టు యూనియన్ నాయకులు భూక్య సునీల్ లు మద్దతు పలికారు. టిడబ్ల్యూ జెఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్రా రఘువీర్, సామ బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు ఆవుల వెంకన్న, ఎండి రఫీ,గజ్జి రాజేష్, నాగపురి హరినాథ్ గౌడ్, గాదే సుమన్, ఓరుగంటి బిక్షపతి, దొంగరి రాజేందర్, పిట్టల శివతేజ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పురస్కరించుకొని పీహెచ్సీలో సన్నాహక సమావేశం





మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశానుసారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వైద్య పరంగా తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య వైద్యాదికారులతో, సిబ్బందితో ప్రోగ్రాం అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పక్షాన నాలుగు ప్రదేశాలలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అవి కురివి వీరభద్ర స్వామి ఆలయము ఎగ్జిట్ గేటు వద్ద ప్రధాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ అంతేకాకుండా కళ్యాణ మండపము ఉపకేంద్రము, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అంతేకాకుండా ప్రతీ ప్రథమ చికిత్స కేంద్రాలలో ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఒక టీం రాత్రి 8 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ఇంకొక టీం రెండు విడతలుగా 64 మంది సిబ్బందికి డ్యూటీలు వేయడం జరిగిందని వీటి పర్యవేక్షణకై ప్రోగ్రాం అధికారులను క్యాంప్ ఇంచార్జ్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరాజిత, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సిహెచ్ ఓ శ్రీహరి, ఎం పి హెచ్ ఈ ఓ ఎండి గౌస్, పిడిఎంవోలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామపంచాయతీల్లో గ్రామసభలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి మయాంక్ సింగ్, కాటారం తహసీల్దార్ నాగరాజు మరియు సంబంధిత అధికారుల బృందం జాదరావుపేట (రఘుపల్లె గ్రామం) మరియు వీరాపూర్ గ్రామపంచాయతీలలో గ్రామసభలను నిర్వహించారు. ఈ సమావేశంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్లో భాగంగా వీరాపూర్ చెరువు విస్తరణ కోసం జాదరావు పేటలో ప్రతిపాదిత 0-11 గుంటల భూమి, వీరాపూర్ లో 22 ఎకరాల 4 గుటల భూమి సేకరణపై గ్రామసభలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్రాథమిక నోటిఫికేషన్ చదివి వినిపించడంతో పాటు, ప్రాజెక్ట్ ప్రభావిత రైతుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు. సంబంధిత అధికారులకు రైతుల అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కార చర్యలు తీసుకునే విధంగా సూచనలు అందించారు.



## ఫ్యాబ్రికేషన్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన

### బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరియాలో భాష ఖాన్ ఫ్యాబ్రికేషన్ లో ప్రవీణ్, అనే కార్మికుడు ఫ్యాబ్రికేషన్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష ఖాన్ దగ్గర చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల కార్మికుడు ప్రవీణ్ కు రావలసిన వేత్తనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది. మొత్తం రావాల్సిన వేతనం 25,000 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి. భాష ఖాన్ ను ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు ప్రవీణ్, తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి. భాష తో పలుమార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం వేతనం, 25,000 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఫ్యాబ్రికేషన్ కార్మికుడు ప్రవీణ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకునికి చల్లా పరామర్శ



దామెర, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కిన్నెర రమేష్ ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ



జనగామ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని చిల్పూర్ మండల పరిధిలో మార్చ్ 6 నుంచి 14వ తేదీ వరకు చిలుపూర్ గుట్టపై వెలసిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బ్రహ్మోత్సవాల గోడపత్రికలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. అంతకుముందు ఆలయ అర్చకుల మంత్రోచ్ఛరణలతో కలెక్టర్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీ ప్రసన్న, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీపీఓ స్వరూప, డీఎస్సీడీఓ విక్రమ్, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, దేవాలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు చర్యలు తీసుకోవాలి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

## గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు

చర్ల మండలం వీరాపురం గ్రామానికి చెందిన కర్ల నాగేశ్వరరావు తండ్రి బతకయ్య వీరాపురం గ్రామంలో సర్వే నంబర్. 22/2 లో 49-50 సెంట్ల భూమిని సరిహద్దులు తెలుసుకొనుటకు ఇప్పటికే చర్ల తాసిల్దార్ కార్యాలయంలోదరఖాస్తు చేసి వున్నానని కావున వీరాపురం గ్రామంలో నాకు సంబంధించిన భూమిలో సర్వే నిర్వహించి సరిహద్దులు చూపించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం చర్ల తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డి పల్లి మండలం పెంట్లం గ్రామానికి చెందిన బొమ్మ కంటి కుమారి భర్త నరసింహా గత 25 సంవత్సరాలుగా పూరి ఇంటిలో నివసించుచున్నామని తాజాగా జరిగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే లిస్టులో నా యొక్క పేరు నమోదు కాలేదని నాది తాటాకు ఇల్లు కానీ సర్వే చేసేవారు ఇంటి ఫోటో తీయకుండా సిమెంట్ కాంక్రీట్ స్లాబ్ అని తప్పుగా నమోదు చేసినారని ఇందిరమ్మ ఇళ్ల లిస్టు అర్హుల జాబితాలో ప్రాధాన్యత కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖకు ఎండార్స్ చేశారు. బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి వెంకటేశ్వర్లు తండ్రి వీరయ్య 2008 డీఎస్సీ పరీక్షలు రాసి ఉతిర్ణత సాధించానని కానీ ఇప్పటి వరకు నాకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేవని నాకు ఎస్జిటి కాంట్రాక్టు టీచర్ పోస్ట్ ఇప్పించగలరని మా కుటుంబాన్ని ఆదుకోగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి అండర్స్ చేశారు. కొత్తగూడెం హనుమాన్ బస్తీకి చెందిన పాక వెంకటేశ్వర్లు తండ్రి మల్లయ్య మా అమ్మ అయినా పాక కనకమ్మ అనారోగ్యం కారణంగా గత కొంతకాలం మంచానికే పరిమితమై కొంత కాలం క్రితం మా స్వగృహం లో నే మ-రణించారని గతంలో మా తల్లిగారి మరణ ధ్రువీకరణ పత్రము తీసుకోలేదని నేను నిరక్షరాసుడైన కారణంగా మరణ ధ్రువీకరణ పత్రం ఎలా పొందాలో తెలియక తీసుకొని లేదని మా అమ్మగారి బ్యాంకు ఖాతా నందు ప్రస్తుతం 75 వేల రూపాయల నగదు ఉన్నట్లు బ్యాంకు అధికారులు మాకు తెలియపరచారని అట్టి నగదును వారసుడైన నాకు చెందాలంటే మా అమ్మగారి మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని బ్యాంకు అధికారులు తెలిపారని ధ్రువీకరణ కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని సుమారు మూడు నెలలు గడిచిన ఇప్పటివరకు ధృవీకరణ పత్రం జారీ కాలేదని కావున మా తల్లి గారి మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం ఆర్డీవోకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం పెంట్రామ్ చెలక గ్రామానికి చెందిన ఈసం కార్తీక్ తండ్రి భద్రయ్య మా ఊర్లో గ్రంథాలయ భవనం నిర్మించడానికి మా ఊరి పెద్దలు మా ఇంటి స్థలం అడిగారని అందుకు మేము గ్రంథాలయంలో ఏదైనా పని ఇప్పించగలరని ఆ పెద్దలను కోరామని దానికి వాళ్లు అంగీకరించారని కానీ ఆ భవనం కట్టి రెండు సంవత్సరాలు దాటుతున్న కనీసం దాన్ని పట్టించుకోని నాధుడే లేరని మా ఊరి గ్రంథాలయాన్ని ప్రారంభించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గ్రంథాలయ ఛైర్మెన్ కు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం

**48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్**

**ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు**

**బల్క్ఎస్ఎంఎస్ లు పంపడం నిషేధం**

**ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ఈ నెల 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్) అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నేడొక ప్రకటన లో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25.02.2025 సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎంసీసీ, టీం సభ్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

# స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలకై చలో కలెక్టరేట్

**అరవింద్ స్వామి**






వనపర్తి జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ రేట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి అరవింద్ స్వామి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్ లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. ప్రభుత్వం ఫీజు బకాయిలను చెలిచ్చకపోతె కాలేజ్ యాజమాన్యం విద్యార్థులకు సాటిఫికేట్స్ ఇవ్వని పరిస్థితి రాష్ట్రములో ఏర్పాడింది దానివలన విద్యార్థులు చదివిన చదువు కు ఫలితం లేకుండా పోయింది. ఈ సమస్యవలనే విద్యార్థులు కూలి పని చేసుకునే కార్మికులుగా తయారవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియాజ్మెంట్ బకాయిలను 6000 కోట్లు రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. ప్రభుత్వం ఫీజు బకాయిలను చెలిచ్చకపోతె రాబోయే రోజులో క్యాంపు ఆఫీస్ ముట్టడిస్తామని డిమాండ్ చేయడం జరిగింది. బీసీ సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలి. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తేదీ 24-02-2025 చలో కలెక్టరేట్ ముట్టడికి కార్యక్రమని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉపాధ్యక్షులు చిట్యాల రాము బీసీ విద్యార్థి సంఘం నాయకులు, లోకేష్ యాదవ్, చక్రి, షఫీ, బీచుపల్లి ముదిరాజ్ ,టి మహేష్ రాకేష్, నాగేంద్రం పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్‌కు ఏర్పాట్లను పూర్తి చేయాలి



## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): పవిత్ర రంజాన్ మాసానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వచ్చేనెల రెండో తేదీ నుండి ప్రారంభమవుతున్న రంజాన్ మాసం పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ గతంలో మాదిరిగానే రంజాన్ మాసానికి అధికారులు ఏర్పాట్లను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. మార్చి రెండవ తేదీ కల్లా అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలన్నారు. మసీదుల వద్ద సరిపోయే తాగునీటి సౌకర్యాన్ని ఆర్డబ్ల్యూఎస్, జీడబ్ల్యూఎంసి అధికారులు కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల వద్ద డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలని , ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ జరగాలన్నారు. పవిత్ర మాసం కాబట్టి మసీదులను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ముస్లిం ఉద్యోగులకు ఒక గంట ముందుగా ఆఫీసు నుండి వెళ్లేందుకు ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని, 24 గంటల పాటు దుకాణాలు తెరిచి ఉంటాయని తెలిపారు. శుక్రవారం, ముఖ్యమైన రోజుల్లో మసీదుల వద్ద ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని, అవసరమైతే అంబులెన్స్ ను కూడా సిద్ధంగా ఉండేటట్టు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ముందుగానే ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలన్నారు. ఆర్డీవోలు, తహసిల్దార్లు తమ పరిధిలోని మసీదులలో ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. రంజాన్ పండగకు సంబంధించిన ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మత పెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లను చేస్తామన్నారు. పవిత్ర రంజాన్ ఏర్పాట్లను రెవెన్యూ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. మున్సిపల్ అధికారులు హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లయితే ఏవైన సమస్యలు ఏర్పడి నట్లయితే ఆ నెంబర్ ను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తమ శాఖ తరఫున ఏర్పాట్లను సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, నారాయణ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీధర్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో పాటు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్**



వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు తప్పనిసరిగా,బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆర్బీఐ వారి వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక క్రమశిక్షణ వారోత్సవాలను నిర్వస్తున్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ వారోత్సవాలు ఈ నెల 24 నుంచి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా శ్రేయస్సు కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హావేలి రాజు, తదితరులు పాల్గొన్నారు

# ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహసీల్దార్ లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులలోని వివిధ మాడ్యూల్స్ లలోని అంశాలపై మండలాల వారీగా క్షుణ్ణంగా చర్చించి, ఆయా పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కారించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, నివేదికలు సమర్పించాలని, రోజూవారీ లక్ష్యాన్ని నిర్దేశించుకొని పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి, వెంటనే పూర్తిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో గోపీరాం, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# 27 నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ

**బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి**

**అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**




హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ వెంకట రెడ్డి అన్నారు, సోమవారం రోజున కలెక్టరెట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షత జరిగింది, ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు. ఫిబ్రవరి 27 నుండి మార్చి5 వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ మరియు ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు. ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించి అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామని, అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. డిఐవో డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, కజాంపురం దామోదర్, బాలరక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, డెమో వి అశోక్ రెడ్డి, డాక్టర్ ఇక్తేదార్ హమీద్ , శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ బి మాధవి, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిస్టర్ జెస్సీ సిరియాక్, సోషల్ వర్కర్లు జి సునీత, ఎస్ చైతన్య, ఓఆర్డబ్ల్యు పి విజయ్ కుమార్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

**ఖబర్దార్ బిడ్డ జాగ్రత్త బీసీ సమాజ మండల అధ్యక్షులు రమేష్ యాదవ్**




ఆత్మకూర్ ఫిబ్రవరి 24 తీన్మార్ న్యూస్:- మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి రాకూడదని అక్కస్సుతోనే కొంతమంది ఆయనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆత్మకూరు మండల బీసీ సమాజ్ మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఆరోపించారు. సోమవారం రోజు వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రాకూడదని కొందరు అగ్రవర్ణ కులస్తులు బీసీలు సమాజంలో ఎదగకూడదనే లక్ష్యంతో ఎమ్మెల్యేకి మంత్రి పదవి రాకూడదని వ్యతిరేకులు అడ్డుకోవాలని చూస్తున్నారని, ఎమ్మెల్యే ఎక్కువ సమయంలో ప్రజల్లో ఉండడం రాజకీయాలలో సర్పంచ్ పదవి నుండి వివిధ పదవులు అనుభవిస్తూ నేడు ఎమ్మెల్యేగా ఎదగడంతో కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరిని విమర్శించడం తగదని కల్మషం లేని మనిషిగా కులమతాలకు అతీతంగా పనులు చేస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు చేయడం సరైనది కాదని, అది ఎవరికి సాధ్యమైనది కాదని త్వరలోనే ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి వస్తుందని అన్నారు బీసీలపై చిన్నచూపు చూస్తున్న అగ్రవర్ణ కులస్తులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా ఏమిటో చూపుతామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సంగేపాగా వంశీ, గడ్డం శ్రీకాంత్,ఎండి రఫీక్,కృష్ణ కాంత్, ఆనంద్,రమేష్,వడ్ల శేఖర్, బందన్న యాదవ్,రవితేజ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ₹4లక్షల కోట్ల సంపద ఆవిరి



## మార్కెట్లకు 'బ్లాక్ మండే'..

**ముంబయి:** దేశీయ మార్కెట్లపై బేర్ పట్టు కొనసాగుతోంది. ట్రంప్ టారిఫ్ భయాల నుంచి సూచీలు కోలుకోవట్లేదు. దీనికితోడు భౌగోళిక రాజకీయ పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మార్కెట్లను మరింత ఒత్తిడిలోకి నెట్టేస్తున్నాయి. ఫలితంగా సోమవారం సెషన్‌లో సూచీలు భారీ పతనాన్ని చవిచూశాయి. మార్కెట్లు ఏకంగా 8 నెలల కనిష్ఠాలకు పడిపోగా.. ఈ ఒక్క రోజే దాదాపు రూ.4లక్షల కోట్లకు పైగా మదుపర్ల సంపద ఆవిరైంది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 850 పాయింట్లు పతనమవ్వగా.. నిఫ్టీ 200 పాయింట్లకు పైగా కుంగింది. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలతో ఈ ఉదయం 74,893 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్.. రోజంతా అదే ఒరవడి కొనసాగించింది. ఒక దశలో 900 పాయింట్లకు పైగా దిగజారి 74,387 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. చివరకు 856.66 పాయింట్లు నష్టపోయి 74,454.41 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ 242.55 పాయింట్లు పతనమై 22,553.35 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 4 పైసలు క్షీణించి 86.72 వద్ద స్థిరపడింది. ఆటో, ఫార్మా, ఎఫ్ఎంసీజీ మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు కుదేలయ్యాయి. ముఖ్యంగా ఐటీ, లోహ, టెలికం సూచీలు 2 శాతం మేర కుంగాయి. నిఫ్టీలో విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టాటా స్టీల్ షేర్లు నష్టాలను చవిచూశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, డాక్టర్ రెడ్డీస్, హీరో మోటార్స్, కొటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి.

మార్కెట్ పతనానికి కారణాలివే..

- విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఒక్క రోజే రూ.3,449.15 కోట్ల మేర పెట్టుబడులను విదేశీ మదుపర్లు వెనక్కి తీసుకున్నారు. ఫిబ్రవరి మొత్తంలో రూ.23,740కోట్ల విదేశీ పెట్టుబడులు తరలిపోయాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఎఫ్‌పీఐ అమ్మకాలు ఏకంగా రూ.లక్ష కోట్లు దాటడం గమనార్హం. ఈ ప్రభావం సూచీలపై తీవ్రంగా పడింది.
- అమెరికాలో ట్రంప్ అధిక టారిఫ్‌ల అమలుతో అక్కడ ద్రవ్యోల్బణం ఎక్కువగా నమోదు కావొచ్చని, దాంతో బాండ్ల ప్రతిఫలాలు పెరిగి భారత్ వంటి వర్ధమాన విపణుల్లో విదేశీ మదుపర్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపబోరని బ్రోకరేజీ సంస్థ నోమురా అంచనా వేస్తోంది. ఇది సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నెలకొన్నాయి. ఇవి ఇప్పుడప్పుడే సద్దుమణిగేలా కన్పించట్లేదు.
- ఇక, రూపాయి పతనం, అమెరికా డాలర్ రిజర్వ్‌లు తగ్గడం, దేశీయంగా కార్పొరేట్ సంస్థల డిసెంబరు త్రైమాసిక ఫలితాలు బలహీనంగా ఉండటం, జీడీపీ వృద్ధిపై ఆందోళనలు మదుపర్ల సెంటిమెంట్‌ను బలహీనపరుస్తున్నాయి.

ADITYA BIRLA HINDALCO

## మధ్యప్రదేశ్‌లో రూ.15 వేల కోట్ల భారీ పెట్టుబడి : హిందాల్కో

ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన ప్రముఖ సంస్థ 'హిందాల్కో ఇండస్ట్రీస్', వచ్చే రెండేళ్లలో రూ.15 వేల పెట్టుబడులు పెట్టేందుకు మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. సోమవారం భోపాల్‌లో జరిగిన మధ్యప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2025లో ఈ పెట్టుబడి ప్రకటన చేసింది. హిందాల్కో..మధ్యప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న రూ.25 వేల కోట్ల విలువైన పెట్టుబడులతో ప్రధానంగా సింగ్రౌలీ జిల్లాలో ఉన్న 'మహన్'లోని ప్రపంచ స్థాయి అల్యూమినియం స్మెల్టర్‌పై దృష్టి సారించింది. హిందాల్కోతో పాటు అల్ట్రాటెక్ సిమెంట్, గ్రాసింకు సంబంధించిన డివిజన్ వంటి ఇతర ఆదిత్య బిర్లా గ్రూప్ సంస్థలు కూడా మధ్యప్రదేశ్‌లో తమ ప్రాజెక్టులను నిర్వహిస్తున్నాయి. హిందాల్కో విస్తరణ ద్వారా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, ఆర్థిక వృద్ధి గణనీయంగా పెరుగుతుందని మధ్యప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది.




## ఎయిర్‌టెల్ కస్టమర్లకు యాపిల్ టీవీం, యాపిల్ మ్యూజిక్ సేవలు..

కస్టమర్లకు మెరుగైన కంటెంట్ సేవలు అందించేందుకు ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తమ వినియోగదారులకు యాపిల్ టీవీం, యాపిల్ మ్యూజిక్ కంటెంట్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తోంది. దీనికోసం టెక్ దిగ్గజం యాపిల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈమేరకు ఎయిర్‌టెల్ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ సదుపాయం ఎయిర్‌టెల్ వైఫై, పోస్ట్‌పెయిడ్ కస్టమర్లకు అందుబాటులో ఉండనుంది. రూ.999 అంతకంటే ఎక్కువ ధర ఉన్న ప్లాన్లపై వైఫై యూజర్లు యాపిల్ టీవీం కంటెంట్‌ను వీక్షించొచ్చు. పోస్ట్‌పెయిడ్ యూజర్లయితే ఇదే ప్లాన్లపై యాపిల్ టీవీం కంటెంట్‌తో పాటు అదనంగా ఆరు నెలల పాటు ఉచితంగా యాపిల్ మ్యూజిక్ యాక్సెస్‌ను పొందొచ్చని కంపెనీ ఆ ప్రకటనలో పేర్కొంది.

**పోస్ట్ పెయిడ్ ప్లాన్లు : రూ.999, రూ.1,199, రూ.1,399, రూ.1,749**

**వైఫై ప్లాన్లు : రూ.999, రూ.1,099, రూ.1,599, రూ.3,999**

కాగా.. గతేడాది ఆగస్టులోనూ ఎయిర్‌టెల్ కంపెనీ, యాపిల్‌తో ఇదేతరహా ఒప్పందం కుదుర్చుకుంది. అప్పుడు ఎక్స్‌ట్రీమ్ ప్రీమియం సబ్‌స్క్రైబర్లకు యాపిల్ టీవీం, యాపిల్ మ్యూజిక్ కంటెంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజా నిర్ణయంతో సాధారణ వైఫై, పోస్ట్‌పెయిడ్ యూజర్లూ ఈ సేవలు పొందొచ్చు. దీంతో కస్టమర్లు హాలీవుడ్, అవార్డ్ విన్నింగ్ సినిమాలు వీక్షించొచ్చు.

## ఐటీలో వేతనాల పెంపు అంతంతే

- **ఆర్థిక అనిశ్చితులు, ఏఐ వినియోగమే కారణం**
- **విశ్లేషకుల అంచనా**



వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఐటీ రంగంలో వేతన పెంపులు మోస్తరుగానే ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన డం, నైపుణ్యాల్లో మార్పులు, కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరగడం ఇందుకు కారణమని చెబుతున్నారు. 2025-26లో సగటు వేతనాల పెంపు 4- 8.5 శాతం మధ్య ఉండొచ్చని, గత సంవత్సరాలతో పోలిస్తే ఇది చాలా తక్కువని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కంపెనీలు వేతనాల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తాయని టీమ్‌లీజ్ డిజిటల్ ఉపాధ్యక్షుడు కృష్ణ అంటున్నారు. వేతన బడ్జెట్‌లో విషయంలో కంపెనీలు చాలా పొదుపు పాటిస్తున్నాయని, సాధారణంగా పెంపులు చేపట్టే ఏప్రిల్-జూన్‌ను మించి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. 'సంస్థలు నైపుణ్య ఆధారిత వేతనాలకు మారుతున్నాయి. ఖర్చుల నియంత్రణకు ద్వితీయ శ్రేణి నియామకాలు చేపడుతున్నాయి. వేతనాల పెంపు, రిటెన్షన్ బోనస్‌లు, ఈసాప్‌ల బదులు ప్రాజెక్ట్ ఆధారిత ప్రోత్సాహకాలను అమలు చేస్తున్నాయి' అని అన్నారు.

- వచ్చే ఆర్థిక సంవత్సరంలో వేతనాల పెంపు 5- 8.5 శాతం మధ్య ఉండొచ్చని రీడ్ అండ్ విల్లో సీఈఓ జానూ మోతియానీ అంచనా వేస్తున్నారు. 'ఇప్పటికైతే రెండంకెల వేతనాల వృద్ధి ఉండకపోవచ్చు. ఐటీ రంగంలో అన్ని కంపెనీలు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. 2025 ఏప్రిల్ నుంచి 4-8% శ్రేణిలో వేతనాల పెంపు ఉంటుందని టీసీఎస్ ప్రకటించింది. పరిశ్రమ ఇదే బాటలో నడవొచ్చు. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, విప్రో, టెక్ మహీంద్రా తుది ప్రకటనలు చేయాల్సి ఉంది' అని అన్నారు. ఏఐ ఆధారిత సామర్థ్యాలు పెరగడం, ఖాతాదారుల డిమాండ్‌ల్లో మార్పులు వంటి ప్రభావం చూపుతున్నాయన్నారు. వలసల రేటు తగ్గడం కూడా వేతనాల పెంపు విషయంలో కంపెనీలు తొందరపడకపోవడానికి కారణమని తెలిపారు. 2023లో 18.3% ఉన్న సగటు వలసల రేటు, 2024లో 17.7 శాతానికి తగ్గింది.
- సగటు వేతనాల పెంపు 6-10 శాతం మధ్య ఉండొచ్చని అడెకో ఇండియా భావిస్తోంది. నైపుణ్యం కలిగిన మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులు, ఏఐతో సంబంధం ఉన్నవారు, మంచి పనితీరు చూపిన వారికి అధిక వేతనాల పెంపులు ఉంటాయని వెల్లడించింది. ఫ్రెషర్ల నైపుణ్యాల విషయంలో కంపెనీలు అప్రమత్తంగా ఉన్నాయని, వీరికి 2-4% వేతనాల పెంపు ఉంటుందని తెలిపింది.

## రూ.లక్ష కోట్ల విదేశీ నిధులు తరలిపోయాయ్




అంతర్జాతీయ వాణిజ్య భయాలతో ఈ ఏడాదిలో ఇప్పటి వరకు రూ.లక్ష కోట్లకు పైగా విదేశీ పెట్టుబడులు వెనక్కి తరలిపోయాయి. ఈ నెల 21 వరకు రూ.23,710 కోట్ల నిధులను దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు(ఎఫ్‌పీఐ) వెనక్కి తీసుకున్నారు. జనవరిలో రూ.78,027 కోట్ల నిధులు తరలిపోయాయి. మొత్తంగా ఇప్పటి వరకు రూ.1,01,737 కోట్ల విదేశీ నిధులు వెనక్కి వెళ్లాయి. దీంతో దేశీయ సూచీ నిఫ్టీ ఈ ఏడాదిలో 4 శాతం వరకు పడిపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై కొత్త సుంకాలు విధించేందుకు చూస్తున్నామని ప్రకటించడం, అనేక దేశాలపై ప్రతీకార సుంకాలు ఉంటాయనే సంకేతాలు ఇవ్వడంతో వాణిజ్య భయాలు అలుముకున్నాయని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియా అసోసియేట్ డైరెక్టర్-మేనేజర్ రీసెర్చ్ హిమాన్షు శ్రీవాస్తవ వెల్లడించారు.

## రిటైల్ రుణాలపై 0.25% వడ్డీ తగ్గింపు: బీఓఎం

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम एक परिवार एक बैंक

ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీఓఎం) గృహ, కారు రుణాలతో పాటు రిటైల్ రుణాలపై 25 బేసిస్ పాయింట్ల (0.25%) మేర వడ్డీ రేటును తగ్గించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇటీవల రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించినందున, బీఓఎం కూడా రేట్ల కోతకు దిగింది. సుమారు 5 ఏళ్ల తర్వాత ఈ నెల 7న ద్రవ్య పరపతి విధాన సమీక్షలో భాగంగా ఆర్‌బీఐ రెపో రేటును 0.25 శాతం తగ్గించి 6.25 శాతానికి పరిమితం చేసిన సంగతి విదితమే. గృహ రుణాలపై ప్రామాణిక వడ్డీ రేటును 8.10 శాతానికి తగ్గించినట్లు బీఓఎం తెలిపింది. ఇది బ్యాంకింగ్ పరిశ్రమలో అతి తక్కువ వడ్డీ రేటు అని పేర్కొంది. కార్ల రుణాలు కూడా 8.45 శాతానికి తగ్గినట్లు వెల్లడించింది. రెపో ఆధారిత రుణ రేటు (ఆర్ఎల్ఎల్ఆర్)కు అనుసంధానమైన విద్య, ఇతర రుణాలపై కూడా 25 బేసిస్ పాయింట్ల వడ్డీ రేటు తగ్గిందని వివరించింది.



## వ్యవసాయ రుణాలపై ఉష్ణోగ్రతల ప్రభావం

### బీసీజీ నివేదిక

ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులతో వచ్చే అయిదేళ్లలో వ్యవసాయ, గృహ రుణాల్లో 30% బకాయిలుగా మారే ప్రమాదం ఉందని బీసీజీ నివేదిక పేర్కొంది. అంతర్జాతీయంగా ఉష్ణోగ్రతలు ఇప్పటికే సగటున 1.2 డిగ్రీలు పెరిగాయని, ఫలితంగా తీర ప్రాంతాల్లో వరదలు వస్తున్నాయని, వ్యవసాయ ఉత్పత్తి తగ్గిందని వెల్లడించింది. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల వల్ల ప్రజల తలసరి ఆదాయం తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు ఇచ్చే సగానికి పైగా రుణాలు, ప్రకృతిపై ఆధారపడ్డాయని.. సహజ విపత్తుల వల్ల వాటి లాభంపై ప్రతికూల ప్రభావం పడుతుందని నివేదిక వివరించింది. 2030 నాటికి దేశంలోని 42 శాతం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 2 శాతం వరకు పెరుగుతాయని అంచనా. వచ్చే అయిదేళ్లలో 321 జిల్లాల్లో ఉష్ణోగ్రతల పెంపు ప్రభావం పడనుంది. వాతావరణ మార్పులను బ్యాంకులు అవకాశంగా కూడా మలుచుకోవచ్చు. దేశంలో పునరుత్పాదక ఇంధన సంస్థలకు ఏడాదికి 150 బి.డాలర్ల వరకు రుణాల అవసరం ఉంది. 2070కు సున్నా ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఈ రుణాలు అవసరమని బీసీజీ ఎండీ, పార్టనర్ అభినవ్ బన్సాల్ తెలిపారు.



## అకౌంట్‌లో నుంచి రూ.236 కట్ అయ్యాయా?

ఎలాంటి మెసేజ్ రాలేదు..ఎవరికీ డబ్బులు పంపించలేదు. అయినా అకౌంట్ నుంచి 236 రూపాయలు కట్ అయ్యాయి. గత కొన్నిరోజులుగా ఎస్బీఐ అకౌంట్స్ ఖాతాదారులు గమనిస్తున్న విషయం ఇదే. అయితే ఎస్బీఐ అకౌంట్ నుంచి డబ్బులు ఎందుకు కట్ అయ్యాయంటే..ఆర్థిక ఏడాది ముగుస్తున్న నేపథ్యంలో ఎస్బీఐ ఏటీఎం కార్డులను వసూలు చేస్తోంది. ఎస్బీఐ క్లాసిక్, సిల్వర్, గ్లోబల్ వంటి కార్డులకు సంబంధించిన వార్షిక రుసుము రూ. 200గా ఉంది. ఈ మొత్తాన్ని ఎస్బీఐ వసూలు చేసింది. అయితే రూ. 236 ఎందుకు కట్ చేశారన్న సందేహం కూడా వస్తుంది. ఈ ట్రాన్సాక్షన్స్ పై 18శాతం జీఎస్టీ వసూలు చేస్తుంది. దీని ప్రకారం 18శాతం అంటే రూ. 36ట్యాక్స్ ఉంటుంది. ఇలా మొత్తం 236 రూపాయలు అకౌంట్ నుంచి కట్ అవుతాయి. అయితే ఈ మెయింటెనెన్స్ ఛార్జీలు అనేవి మనం ఉపయోగించే కార్డ్ రకంపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ ఖాతాలో సరిపడ డబ్బులు లేనట్లయితే బ్యాలెన్స్ మైనస్ అవుతుంది. క్లాసిక్, సిల్వర్, గ్లోబల్ కార్డులకు రూ. 236కట్ చేసుకుంటారు. అలాగే యువ, గోల్డ్, కాంబో, మై కార్డ్ కోసం రూ. 250తో పాటు అదనంగా జీఎస్టీ వసూలు చేస్తారు. ఇక ప్లాటినం కార్డులకు మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ కార్డులపై మొత్తం రూ. 350తోపాటు జీఎస్టీ వసూలు చేస్తారు. గరిష్టంగా ప్రైడ్, ప్రీమియం కార్డులపై ఏకంగా రూ. 425తో అతనంగా జీఎస్టీని వసూలు చేస్తారు. అయితే కొందరికి ఈ డబ్బు డెబిట్ కు సంబంధించి మెసేజ్ లు కూడా వస్తున్నాయి. అకౌంట్ మెయింటెనెన్స్ ఛార్జీ పేరుతో డబ్బులు కట్ అయినట్లు మెసేజ్ లు వస్తున్నాయి. ఇక ఎస్బీఐ యూపీఐ పేమెంట్స్ విషయంలో కూడా కీలక నిర్ణయం తీసుకుంది ఎస్బీఐ. రోజువారీ యూపీఐ లావాదేవీ లిమిట్ ను అమలు చేసింది. దీని ప్రకారం యూజర్లు రోజుకు గరిష్టంగా 10ట్రాన్సక్షన్స్ చేసుకోవచ్చు. గరిష్టంగా రూ. లక్ష వరకు ట్రాన్సాక్షన్ చేసుకోవచ్చు. అయితే ఈ మొత్తాన్ని పెంచుకోవాలంటే ఎస్బీఐకి చెందిన యోనో యాప్ ద్వారా ట్రాన్సాక్షన్స్ చేసుకోవచ్చు.



# యుద్ధాలతో పాఠాలు నేర్వని అగ్రదేశాలు!

ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయ్యాయి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఈ మూడేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. అనేక దేశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం అయ్యాయి. రష్యా అధినేత పుతిన్ అహంకారం, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మూర్ఖత్వం కారణంగా ఇరు దేశాల ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోయారు. అయినా యుద్ధం అయిపోయిదంనడానికి లేకుండా పోయింది. అడపాదడపా దాడులు సాగుతూనే ఉన్నాయి. అలాగే ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతానికి నివురుగప్పిన నిప్పులా ఉంది. ప్రపంచంలో రాజ్యాధినేతల కారణంగా చిన్నచిన్న దేశాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. ఒక్క ఉక్రెయిన్ యుద్ధం కారణంగానే ప్రపంచం ఎంతగా నష్ట పోయిందీ అందరికీ తెలుసు. ప్రధానంగా ధరలపై విపరీత ప్రభావం చూపింది. ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. ఈ సమయంలో అన్ని దేశాలు ఉమ్మడి నిర్ణయం తీసుకుని భవిష్యత్ యుద్ధాల నివారణకు పూనుకోవాలి. మధ్యయుగాల్లో దాడులతో ఆయా దేశాలను కబళించిన రాజ్యకాంక్ష ఉన్న నేతల తరహాలోనే నేటి అగ్రరాజ్యాలు వ్యవహరిస్తున్నాయనడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. ఇలా సైనిక పాటవం ఉన్న దేశాలు ఇదిగో యుద్ధం అదిగో యుద్ధం అంటూ పరిస్థితులను వేడెక్కించడం కారణంగా ప్రజల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ప్రతి దేశం సైనికంగా బలపడాలి. అలాగే చుట్టుపక్కల ఉన్న దేశాలు సైనిక కూటమిగా ఏర్పడాలి. ఇతరదేశాల దాడులను తట్టుకునేందుకు సైనికంగా బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని ఉక్రెయిన్ యుద్ధం పాఠాలు నేర్పుతోంది. లేకుంటే ఉక్రెయిన్‌లా లొంగిపోక తప్పదు. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్ అధినేత తప్పుపట్టారు. ఆయన టర్మ్ అయిపోయిన నేతగా ప్రకటించారు. అలాగే గాజాను ఆక్రమించు కుంటామని అన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపడానికి రష్యాను కట్టడి చేయడానికి ప్రపంచదేశాల్లో ఏ ఒక్కటీ ప్రయత్నించలేదు. అగ్రరాజ్యాలు తలచుకుంటే ఏ దేశం మీదయినా దాడులు చేయవచ్చని తాజాగా ఉక్రెయిన్ యుద్ధంతో మరోమారు తేలిపోయింది. సైనికపరంగా.. ఆర్థికంగా బలంగా ఉంటే చాలని రష్యా, అమెరికాలు తేల్చేశాయి. ఇక అణు సామర్థ్యం ఉంటే అంతే సంగతులు. రేపు చైనా కూడా ఇదే నీతిని అవలంబిస్తుందని వేరుగా చెప్పనక్కర లేదు. పక్కనే ఉన్న తైవాన్ తమ భూభాగమే అని వాదిస్తోంది. అనేకమార్లు దాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేసింది. భారత్‌తో గిల్లి కజ్జాలు పెంచుకుంటోంది. భారత్‌లో ఉన్న అరుణాచల్ తమదే అంటోం ది. టిబెట్‌ను అప్పనంగా ఆక్రమించుకుంది చాలక, పాక్‌ను ఎగదోస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం అత్యంత ప్రమాదకరపరిస్థితిలో ఉందని తాజా ఘటనలు రుజువు చేశాయి. గత ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అగ్రరాజ్యాలుగా ఎదిగిన అమెరికా, రష్యాలు దాడులకు తెగబడుతూనే వ చ్చాయి. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవ త్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. తరవాత తాలిబన్లను అణచివేసే క్రమంలో అమెరికా అఫ్గాన్‌లో పాగా వేసి చేయి కాల్చు కుంది. 33సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. అమెరికా రష్యాల అగ్రరాజ్య అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించుకుంటూనే ఉన్నాయి. ఏ చిన్న కారణం దొరికినా అగ్రరాజ్యాలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. రష్యా, అమెరికాల సరసన ఇప్పుడు చైనా కూడా చేరబో తున్నది. తన ప్రతాపం చూపేందుకు అది అడపాదడపా యత్నిస్తూనే ఉంది. భారత్ వంటి పెద్ద దేశాన్ని కూడా అది భయపెడుతూనే ఉంది. ఇలా పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకు తాజా ఉదాహరణగా చెప్పుకోవాలి. అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ప్రపంచం ఇప్పుడు ఆలోచించాలి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియ త్నాంలో అమెరికా జోక్యంతో మొదలయ్యింది. అయితే వియత్నాం అమెరికాను నిలువరిం చడంలో గట్టిగానే పోరాడింది. క్యూబా విషయంలోనూ అమెరికాకు గట్టి ఎదురుదెబ్బే తగిలింది. 1979 డిసెంబర్‌లో అఫ్ఘానిస్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించు కుంది. అఫ్ఘాన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠవేసింది. అయితే రష్యాను వ్యతిరేకించే క్రమంలో అమెరికా తాలిబన్లను సృష్టించింది. విషాద మేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం కారణంగా అఫ్ఘాన్ శిథిలం అయ్యింది. వియత్నాం నుంచి అమెరికా నిష్క్ర మించినట్టుగానే సోవియట్ అఫ్ఘాన్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్ర మించేందుకు అమెరికా దాడులు చేసింది. ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్ పాలకులు ప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య తప్ప మరోటి కాదు. అలా అక్కడి సద్దాం ప్రభుత్వాన్ని కూలదోయడమే గాకుండా అతడిని ఉరితీసే వరకు నాటి అధ్యక్షుడు బుష్ నిద్రపోలేదు. ఇలా జరిగిన ఘటనలన్నీ ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల కిలోమీటరల్ దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. వియత్నాం, అఫ్ఘాన్, ఇరాక్, ఉక్రెయిన్లలో అగ్ర రాజ్యాల దాడులు అన్నీ అహంకారపూరితంగా సాగినవే అని చెప్పాలి. అలాగే 1979లో అఫ్ఘాన్‌ను సోవియట్ యూనియన్, ఇప్పుడు ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడం పూర్తిగా న్యాయవిరుద్ధం. అధికారంలో ఉన్న అమెరికా, రష్యా నేతల అహంకారమే అం దుకు పురిగొల్పాయని భావించాలి. తమకంటే చిన్న వైన, సైనికం గా అంతగా శక్తిమం తం కాని దేశాలను ఆక్రమించుకోవడం తమ హక్కుగా అగ్రరాజ్యాలు భావించడం వల్ల నే ఇలాంటి విపత్కర పరిస్థితులను ఇప్పుడు ప్రపంచ దేశాలు చూడాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ దేశాలు భవిష్యత్ గురించి ఆలోచించాలి. ఐ క్యరాజ్య సమితి ఉత్సవ విగ్రహంలా కాకుండా నిర్ణయాత్మక పాత్ర పోషించాలి. ఐక్యరా జ్యసమితిని బలోపేతం చేయడంతో పాటు, అన్ని దేశాలకు సమాన ప్రాతినిధ్యం దక్కేలా చేయాలి.

# మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

**భోపాల్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్):** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణా న్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అ ప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకా శం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు



క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబ డుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కసమ్మిట్‌కి 60 దేశాలకు చెందిన పారిశ్రా మికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

# మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్



**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్):** రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేసింది. ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులు ప్రచారాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ నెల 27న తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే తేదీతో పాటు మరో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలను మూసివేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈనెల 25 నుంచి 27 వరకు వైన్ షాప్స్ క్లోజ్ అవుతాయని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 25న సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు మద్యం దుకాణాలను బంద్ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. వైన్ షాపులతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా మూసివేయనున్నట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్ సిటీ శివారులు మద్యం షాపులు పూర్తి బంద్ అవనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ రెండింటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మద్యం షాపులను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు గ్రామాల్లో మద్యం షాపులు మూతపడతాయి. యాదాద్రి జిల్లాలో కూడా ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరికలు కూడా జారీ చేశారు.

# ప్రైవేటు బస్సు దగ్ధం.. తప్పిన ప్రమాదం

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్):** మిర్యాలగూడ ఘటన మరవకముందే సోమవారం మరో బస్సు ప్రమాదం సంభవించింది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం మల్లెబోయిన్పల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా వెనక టైరు పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో బస్సులో ఉన్నవారంతా ఒక్కసారిగా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు పెట్టారు. ప్రమాద సమయంలో మ్తొత్తం 40మంది ప్రయాణికులు ఉండగా.. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్‌లో బొలెరో, ద్విచక్రవాహనం ఢీకొని ఓ విద్యార్థి మృతిచెందగా.. ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. బుడమోర్సు గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి మురళి పని నిమిత్తం వెళ్తుండగా వేగంగా వచ్చిన బొలెరో అతన్ని ఢీకొట్టింది. దీంతో విద్యార్థి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

# కుంభమేళాపై వక్రబుద్ధి

## తప్పుడు కథనాల పై అధికారుల చర్యలు

## 140 సోషల్ మీడియా అకౌంట్స్ సీజ్

**ప్రయాగ్‌రాజ్, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్):** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా మరో రెండు రోజుల్లో ముగియనుంది. 45 రోజుల పాటూ సాగే ఈ కుంభమేళాలో ఇప్పటికే 60 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. అయితే, మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. కొందరు దీనిపైనా దురుద్దేశ్య పూర్వక కథనాలు ప్రసారం చేపట్టారు. దీంతో వీటిపై అధికారులు చర్యలు చేపట్టారు. మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్‌ను వ్యాప్తి చేసిన 140 సోషల్ మీడియా అకౌంట్స్‌పై కేసు నమోదు చేసినట్లు మహాకుంభ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైభవ్ కృష్ణ వెల్లడించారు. ఆయా సోషల్ మీడియా ఖాతాలపై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. ఇక ఈ మహాకుంభమేళా ముగింపు రోజు ఫిబ్రవరి 26న జరగనున్న మహాశివరాత్రి పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆరోజు పెద్ద సంఖ్యలో జనం ప్రయాగ్‌రాజ్‌కు వస్తారని అంచనా వేసినట్లు చెప్పారు. ఈ మేరకు మహాకుంభ్ ప్రాంతంలో ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎంత మంది యాత్రికులు వచ్చినా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ఈ మహాకుంభమేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26 శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ కుంభమేళా ముగియనుంది.



# ఆనందమే అసలు సిసలు ఐశ్వర్యం!

**తిరుమల, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్):** సంతోషంగా ఉండటమనేది ఎంతో అవసరం. ఎంత సంపాదించానే దానికన్నా మనం ఎంత సంతోషంగా ఉన్నామన్నదే ముఖ్యం. మనం ఎంత సంపాదించామనే దానిపై ఇది ఆధారపడి ఉండదు. సంతోషమన్నది మన మానసిక ప్రవర్తనను బట్టి ఉంటుంది. మనస్సులో ఆనందంగా ఉండాలన్న సంకల్పం ఉంటే అందుకు అడుగు పడుతుంది. ప్రతి విషయానికి ఆందోళన చెందితే...డబ్బు, స్వార్థం కోసం తంటాలు పడితే ఆనందం ఆవిరైపోయింది. ఎన్ని ఆధునిక పరికరాలు మన వద్ద ఉన్నాయనే దానిపైనా ఉండదు. అవసరాన్ని బట్టి భారమైన విషయాల్ని తేలిగ్గా భావించాలి. జీవితంలో చేసిన తప్పులన్నీ క్షమించేయాలి. స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తగవులు మానాలి. మనం మానవ మాత్రులమని గుర్తించాలి. బాధ కలిగించే సంఘటనలు జీవితంలో ఎన్నో జరుగుతాయి. పగలు, ప్రతీకారాలు సంతోషాన్నివ్వవు. పగ అంటే తలపై ఎంతో భారంతో ఒక కొండ పైకి ఎక్కుతున్నట్టే! బరువంతా దింపుకొంటే కొండ ఎక్కడం తేలిక. అవసరాన్ని బట్టి మన డబ్బు, శారీరక శ్రమ, మానసిక శ్రమ, మన సమయాన్ని ఇతరులకివ్వాలి. ఇతరుల విజయం, సంతోషం కోసం పాటుపడాలి. అనాథలకు సేవ చేయడంలో సంతోషం దాగి ఉంటుంది. 'సొంత లాభం కొంత మానుకు పొరుగు వానికి తోడు పడవోయ్... అన్న గురజాడ మాటలను చేతల్లో చూపెడితే సంతోషం జాడ తెలుస్తుంది. ఇతరులు సంతోషం కోసం చెట్టు ఫలాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం ఆవు పాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం నది నీరిస్తూ ప్రవహిస్తుంది. అందుకే, ఇతరులు సంతోషం కోసం కొంతైనా మనిషన్న వాడు కృషిచేయాలి. అప్పుడే మానవ జన్మకు సార్థకత కలుగుతుంది.

# ఆదిత్య మెడికల్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యే




**మేడ్చల్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): :** మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్ వద్ద ఆదిత్య మెడికల్ అకాడమీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాంకు సాధించడానికి మెడికల్ అకాడమీల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు మంచి కోచింగ్ ఇచ్చి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, భాను గౌడ్, హేమ, రాబిన్సన్, మహేష్ గౌడ్, నవీన్ గౌడ్, జంపాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పాక్‌తో ఆటంటే.. 'విరాట్' రూపమే

**అసలే ఛేజింగ్.. ఆపై పాకిస్థాన్.. విరాట్ విశ్వరూప ప్రదర్శనకు ఇంతకంటే మంచి టైమింగ్ ఉంటుందా..? తన బలహీనతగా మారిన ట్రేడ్‌మార్క్ షాట్‌ను సరిచేసుకొని మరీ పాక్ బౌలర్లను ఓ పద్ధతిగా చితకబాదాడు. స్లో పాయిజన్‌లా.. సింగిల్స్, డబుల్స్‌తో దాయాది నుంచి మ్యాచ్‌ను లాగేసుకొన్నాడు. కింగ్ ఈ క్లాస్ ఇన్నింగ్స్‌తో క్రికెట్ ఫ్యాన్స్ ఎదురుచూపులకు తెరదించాడు. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఛాంపియన్స్ ట్రోఫీలో డిఫరెంట్ విరాట్ ఆడుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు పేలవమైన ఫామ్‌తో విరాట్ తీవ్ర నిస్పృహలో ఉన్నాడు. ఆడిన ఏకైక రంజీ మ్యాచ్‌లో కూడా ఓ రైల్వేస్ బౌలర్ అతడిని క్లీన్‌బౌల్డ్ చేశాడంటే అర్థం చేసుకోవచ్చు. ఇక విమర్శకులు కూడా తరచూ చేసే రిటైర్మెంట్ ప్రచారాన్ని మరోసారి ట్రెండింగ్‌లోకి తీసుకొచ్చారు. దీనికితోడు ట్రేడ్ మార్క్ షాట్ కవర్‌డ్రైవ్ అతడి ఔట్లకు ప్రధాన కారణంగా మారింది. మరోవైపు బౌలర్లు ఫిఫ్త్ స్టంప్‌కు గురిపెట్టి అతడిని తరచూ బోల్తా కొట్టించేవారు. ఉపఖండంలో ఎదిగిన విరాట్ స్పిన్నర్లను ఎదుర్కోవడంలో అవస్థలు పడుతున్నాడనే అపవాదు మూటగట్టుకొన్నాడు. ఇక ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మాత్రం ఓ అర్ధశతకం బాది నేను సిద్ధమవుతున్నా అనే సంకేతాలు పంపాడు.**

## అలుపెరగని వేటగాడు..

సాధారణంగా ఛేజింగ్ అంటే జట్లపై ఒత్తిడి ఉంటుంది. కానీ, విరాట్ దీనికి పూర్తిగా భిన్నం. లక్ష్యాన్ని వేటాడుతూ పరుగుల వరద పారించడం అతడి స్టైల్. తన కెరీర్‌లో 158 ఇన్నింగ్స్‌ల్లో ఛేజింగ్ చేశాడు. దాదాపు 7,975 పరుగులు ఈ క్రమంలో సాధించినవే. అంతేకాదు.. అతడు 27 శతకాలు.. 41 అర్ధశతకాలను కూడా ఆ సమయంలోనే పూర్తి చేశాడు. కెరీర్ బ్యాటింగ్ సగటు 58 కాగా.. ఛేజింగ్‌లో మాత్రం 64గా ఉంది. ఈ గణాంకాలు లక్ష్యసాధనలో విరాట్ ఎంతటి ప్రమాదకారో చెబుతున్నాయి. ఇక విరాట్ సెంచరీ అంటే జట్టు విజయం దాదాపు ఖాయం. ఈ విషయాన్ని అతడి గణంకాలే చెబుతున్నాయి. 51 శతకాలు సాధించగా.. వాటిల్లో 43 సార్లు భారత్ విజయం సాధించగా.. ఒకసారి ఫలితం తేలలేదు. కేవలం ఏడు శతకాలు సాధించిన సమయంలో ఓటమిని చవిచూసింది.

## దాయాదితో పోరు అంటే చాలు..

ఇక పాకిస్థాన్‌తో మ్యాచ్ అంటే చాలు.. కింగ్ ఓ యుద్ధానికి సిద్ధమైనట్లు సాధన చేస్తాడు. తాజాగా జరిగిన మ్యాచ్‌కు ముందు దుబాయ్‌లో కూడా నెట్స్‌కు అందరికంటే రెండు మూడు గంటల ముందే వచ్చి సుదీర్ఘంగా ప్రాక్టీస్‌లో గడిపాడు. ఆ ఫలాన్ని మ్యాచ్‌లో అందుకొన్నాడు. ఇక విరాట్ మ్యాచ్ పరిస్థితులను అంచనా వేయడంలో దిట్ట. తాజా మ్యాచ్‌లో కూడా రోహిత్ తర్వాత మరో వికెట్ వెంటనే కోల్పోకుండా.. మెల్లగా స్ట్రైక్‌ను రొటేట్ చేస్తూ.. టాప్‌గేర్‌లోకి వెళ్లాడు. శతకం కోసం 46 సింగిల్స్.. 13 డబుల్స్ చేశాడంటే మైదానంలో ఎంత చురుగ్గా కదిలాడో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలో పాక్ ఆటగాళ్లు ఎంత కవ్వించినా.. తన సహనాన్ని కోల్పోకుండా స్థిమితంగా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఇది విరాట్ అసలైన స్టైల్‌కు పూర్తిగా భిన్నం. పాక్‌పై తన కెరీర్‌లో కింగ్ మొత్తం 17 వన్డేలు ఆడాడు. వాటిల్లో 4 శతకాలు, రెండు అర్ధశతకాలున్నాయి. దాయాదిపై 2015 నుంచి ఆడిన 8 మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు, 2 అర్ధశతకాలు ఉన్నాయి. ఇక పొట్టి ఫార్మాట్‌లో కూడా అతడికి పాక్‌పై ఘనమైన రికార్డే ఉంది. 11 మ్యాచ్‌ల్లో ఐదు అర్ధ శతకాలు, 70 సగటుతో ఏకంగా 492 పరుగులు చేశాడు. రెండేళ్ల క్రితం మెల్‌బోర్న్‌లో టీ20 ప్రపంచకప్‌లో ఆ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఓటమి కోరల నుంచి భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. పాక్‌తో జరిగే సమరం విషయంలో ఫ్యాన్స్ భావోద్వేగాలు అతడికి బాగా తెలుసు. అంతేకాదు.. ఇటీవల విరాట్ కవర్‌డ్రైవ్ కొడితే వికెట్ కోల్పోతున్నాడంటూ జరిగిన ప్రచారానికి ఈ మ్యాచ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టాడు. హారిస్ రవూఫ్ ఈ మ్యాచ్‌లో విరాట్‌ను ఊరించేలా ఆఫ్‌స్టంప్ బయటకు బంతిని వేశాడు. కోహ్లీ తన ట్రేడ్‌మార్క్ కవర్ డ్రైవ్‌తో దానిని బౌండరీ లైన్ దాటించాడు. కొద్దిసేపటి తర్వాత మరోసారి కవర్ డ్రైవ్‌తో బౌండరీకి చేర్చాడు. 'కింగ్ కవర్ డ్రైవ్ ఈజ్ బ్యాక్' అనే బలమైన సంకేతాలను క్రికెట్ ప్రపంచానికి పంపాడు. ఫామ్ తాత్కాలికమని.. క్లాస్ శాశ్వతమని మరోసారి చెప్పాడు.




## ఫామ్‌లో లేడన్నారు.. కానీ సత్తా చాటాడు..

### కోహ్లీపై రిజ్వాన్ ప్రశంసలు

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ ఫలితంతో భారత్ దాదాపు సెమీస్ బెర్తు ఖరారు చేసుకోగా.. పాక్ ఇంటిముఖం పట్టినట్లే. ఫామ్ లేమితో తంటాలు పడుతున్న విరాట్ కోహ్లీ (100) మేటి ఇన్నింగ్స్ ఆడి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. కోహ్లీ చక్కని కవర్‌డ్రైవ్ షాట్లతో అలరించాడు. దీంతో విరాట్‌పై మాజీ భారత ఆటగాళ్లతోపాటు ఇతర దేశాల మాజీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. భారత్‌తో మ్యాచ్ ముగిసిన అనంతరం పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. ఈసందర్భంగా కోహ్లీ ఆడిన తీరును మెచ్చుకున్నాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి ఎంతో ప్రయత్నించామని.. కానీ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను తమ నుంచి లాగేసుకున్నాడని పేర్కొన్నాడు. 'విరాట్ కోహ్లీ హార్డ్ వర్క్ చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ మ్యాచ్ కోసం అతను చాలా కష్టపడి ఉంటాడు. చాలా ఈజీగా బంతిని బాదేశాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి చాలా ప్రయత్నించాం. మేం అతడికి పరుగులు ఇవ్వొద్దనుకున్నాం. కానీ, సునాయాసంగా పరుగులు రాబట్టి మా నుంచి మ్యాచ్‌ని లాగేసుకున్నాడు. కోహ్లీ ఫిట్‌నెస్ లెవల్, అతను కష్టపడిన తీరును కచ్చితంగా మెచ్చుకుంటాను. ఎందుకంటే అతను క్రికెటర్. మేమూ క్రికెటర్లమే. కోహ్లీ ఫామ్‌లో లేడని అందరూ అన్నారు. కానీ, పెద్ద మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాడు' అని రిజ్వాన్ వివరించాడు.

## ఇంటర్నెట్‌లో అనుష్క రియాక్షన్ వైరల్



ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం నమోదు చేసింది. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో నెగ్గింది. టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. కొంతకాలంగా తనపై వస్తున్న విమర్శలకు విరాట్ అద్భుత శతకంతో సమాధానమిచ్చాడు. విరాట్ మళ్లీ ఫామ్ అందుకోవడంతో అభిమానులు జోష్‌లో ఉన్నారు. ఈ క్రమంలోనే తన సతీమణి, నటి అనుష్క శర్మ కూడా కింగ్ సెంచరీపై ఆనందం వ్యక్తం చేసింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఫొటో షేర్ చేసింది. ఇండో-పాక్ మ్యాచ్‌ను ఇంటి నుంచే వీక్షించిన అనుష్క, టీవీలో విరాట్ సెంచరీ సంబరాలను ఫొటో తీసి షేర్ చేసింది. దానికి 'లవ్', 'హైఫై' ఎమోజీలను జత చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఇక సెంచరీ చేసిన తర్వాత కోహ్లీ తన మెడలోని గొలుసుకున్న వెడ్డింగ్ రింగ్‌ను ముద్దాడాడు. అనుష్కకు సందేశమిచ్చేలా కెమెరాకు విజయసంకేతం చూపించాడు. ప్రస్తుతం అనుష్క పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో విరాట్ అద్భుత ఇన్నింగ్స్‌ను పాకిస్థాన్ కెప్టెన్ రిజ్వాన్ ప్రశంసించాడు. తమ నుంచి కోహ్లీ మ్యాచ్ లాగేసుకున్నాడని అన్నాడు. 'విరాట్ హార్డ్ వర్క్ చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ మ్యాచ్ కోసం అతను చాలా కష్టపడి ఉంటాడు. చాలా ఈజీగా బంతిని బాదేశాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి చాలా ప్రయత్నించాం. మేం అతడికి పరుగులు ఇవ్వొద్దనుకున్నాం' 'కానీ, సునాయసంగా పరుగులు చేస్తూ మా నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నాడు. కోహ్లీ ఫిట్‌నెస్ లెవల్, అతను కష్టపడిన తీరును కచ్చితంగా మెచ్చుకుంటాను. ఎందుకంటే అతను క్రికెటర్. మేమూ క్రికెటర్లమే. కోహ్లీ ఫామ్‌లో లేడని అందరూ అన్నారు. కానీ, పెద్ద మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాడు' అని మ్యాచ్ అనంతరం రిజ్వాన్ పేర్కొన్నాడు. కాగా, ఈ మ్యాచ్‌లో విరాట్ 100 (116 బంతుల్లో) అదరగొట్టాడు. విరాట్‌కు వన్డేల్ల ఇది 52వ సెంచరీ కాగా, ఓవరాల్‌గా 82వ అంతర్జాతీయ శతకం. ఈ లిస్ట్‌లో విరాట్ కంటే ముందు సచిన్ తెందూల్కర్ (100 సెంచరీలు) ఒక్కడే ముందున్నాడు. ఈ మ్యాచ్?లోనే విరాట్ మరో ఘనత సాధించాడు.



## బాబర్ అజామ్ కాదు.. విరాట్ కోహ్లీ అసలైన కింగ్

### పాక్ మాజీ కెప్టెన్ మహ్మద్ హాఫీజ్

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో పాక్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ (23) తక్కువ స్కోరుకే వెనుదిరిగాడు. అతను హార్దిక్ పాండ్య బౌలింగ్‌లో వికెట్ కీపర్ కేఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఈనేపథ్యంలో బాబర్ అజామ్‌పై ఆ దేశ మాజీ కెప్టెన్ మహ్మద్ హాఫీజ్ విమర్శలు గుప్పించాడు. భారత్‌పై బాబర్ అజామ్ ఇప్పటివరకు ఆడిన ఒక్క మ్యాచ్‌లోనూ పాక్ జట్టు గెలవలేదని, సోషల్ మీడియాలో మాత్రం అతనికి అనవసరమైన హైప్ ఇస్తున్నారని వ్యాఖ్యానించాడు. పీఆర్ ఏజెన్సీలపై కూడా హాఫీజ్ విమర్శలు చేశాడు. ఎవరినైనా 'కింగ్' అని పిలవాలంటే అందుకు బాబర్ అజామ్ అర్హుడు కాదని.. దానికి విరాట్ కోహ్లీ అర్హుడని హాఫీజ్ పేర్కొన్నాడు. పాక్‌పై కోహ్లీ (100లి) సెంచరీ బాది జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. మ్యాచ్ అనంతరం హాఫీజ్ మాట్లాడుతూ కోహ్లీని బిగ్ మ్యాచ్ ప్లేయర్ అని కొనియాడాడు. కోహ్లీ ప్రపంచవ్యాప్తంగా పరుగులు సాధించాడని, 'కింగ్' అని పిలవడానికి అర్హుడని చెప్పాడు. 'విరాట్ హైస్టేజ్ పెర్ఫార్మర్. అతను పెద్ద మ్యాచ్‌ల్లో మంచి ప్రదర్శన చేస్తాడు. భారత్... పాకిస్థాన్‌తో ఆడినప్పుడల్లా ఆ మ్యాచ్‌లలో మీకు స్టార్‌గా మారే అవకాశం వస్తుంది. షోయబ్ మాలిక్ భారత్‌పై బాగా బౌలింగ్ చేశాడు. అక్కడే అతను స్టార్ అయ్యాడు. షాహిద్ ఆఫ్రిది భారత్‌పై సిక్సర్లు బాది స్టార్ అయ్యాడు. విరాట్ కోహ్లీ ఇలాంటి సందర్భాల కోసం వేచిచేస్తూ, వాటిని సద్వినియోగం చేసుకొంటాడు. అతను పాజిటివ్ మైండ్‌సెట్‌తో ఉంటాడు. 'నేను భారత్ కోసం మ్యాచ్ గెలుస్తాను. నేను ఆడటమే కాదు, నా దేశం కోసం మ్యాచ్ గెలుస్తాను' అని అనుకుంటాడు. అందుకే అతను ప్రపంచంలోనే గొప్ప బ్యాటర్. 'కింగ్' అని పిలవడానికి విరాట్ కోహ్లీ అర్హుడు. బాబర్ అజామ్ కాదు. కోహ్లీ ప్రదర్శన చూడండి. అతను ప్రపంచవ్యాప్తంగా బాగా ఆడాడు. పీఆర్‌ని నియమించి కింగ్‌గా మారలేదు' అని మహ్మద్ హాఫీజ్ వివరించాడు.


## బంగ్లాదేశ్‌పై న్యూజిలాండ్ విజయం

### సెమీస్ బెర్త్ ఖరారు



ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్ సెమీస్ దిశగా దూసుకెళ్లింది. బంగ్లాదేశ్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 237 పరుగుల లక్ష్యాన్ని 46.1 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. రచిన్ రవీంద్ర 112 (105) సెంచరీతో ఆకట్టుకున్నాడు. లేథమ్ 55(76) పరుగులు సాధించి రనౌట్‌గా వెనుదిరిగాడు. ఫిలిప్స్ 21 (28), బ్రేస్‌వెల్ 11 (13) నాటౌట్‌గా నిలిచారు. కాన్వే 30(45), విలియమ్సన్ 5(4) పరుగులు చేయగా.. విల్ యంగ్ డకౌట్ అయ్యాడు. బంగ్లా బౌలర్లలో టస్కిన్ అహ్మద్, నహీద్ రాణా, ముస్తాఫిజుర్ రెహ్మాన్, రిషాద్ హొస్సేన్‌లు ఒక్కో వికెట్ తీశారు. న్యూజిలాండ్ విజయంతో.. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు సెమీస్ రేసు నుంచి నిష్క్రమించాయి. దీంతో గ్రూపు - ఎ నుంచి భారత్, న్యూజిలాండ్ జట్లు సెమీస్‌కు చేరాయి. ముందుగా.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 236 పరుగులు చేసింది. కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో(77), జాకెర్ అలీ (45), రిషాద్ హొస్సేన్ (26), తంజిద్ హసన్ (24) సహా మిగిలిన ప్లేయర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం అయ్యారు. దీంతో మొత్తంగా మోహదీ హసన్ మిరాజ్ (13), టస్కిన్ అహ్మద్ (10), తౌహిద్ (7), ముష్ఫికర్ రహీమ్ (2), మహ్మదుల్లా (4) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. దీంతో 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 236 పరుగులు చేసింది. 237 పరుగుల లక్ష్య ఛేదనలో బ్యాటింగ్ వచ్చిన కివీస్ ప్లేయర్లలో కాన్వే(30), రచిన్ రవీంద్ర(112), టామ్ లాథమ్(55), గ్లెన్ ఫిలిప్స్(21)లు అత్యంత కీలకమైన మ్యాచ్‌లో అద్భుతంగా రాణించి జట్టుకు విజయాన్ని అందించారు. దీంతో కివీస్ సునాయాసంగా సెమీస్‌కు చేరింది.

## భారత డ్రెస్సింగ్ రూంలో సందడి చేసిన ధావన్..



భారత ఆటగాళ్లలో జోష్ నింపేందుకు టీమ్ మేనేజ్‌మెంట్ వన్డే వరల్డ్ కప్-2023 నుంచి ప్రతి మ్యాచ్‌లో అత్యుత్తమంగా ఫీల్డింగ్ చేసిన ప్లేయర్‌కు బెస్ట్ ఫీల్డర్ అవార్డు ఇస్తున్నది. చాంపియన్స్ ట్రోఫీలోనూ ఆ ఆనవాయితీని కొనసాగిస్తున్నది. పాకిస్తాన్‌తో మ్యాచ్‌కు సంబంధించి బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అక్షర్ పటేల్‌ను వరించింది. అక్షర్‌తోపాటు జడేజా, శ్రేయస్ అయ్యర్ కూడా అవార్డు కోసం పోటీ పడ్డారు. కానీ, అక్షర్ అవార్డు గెలిచినట్టు ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ప్రకటించాడు. అక్షర్‌కు బెస్ట్ ఫీల్డర్ అవార్డును భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ అందజేశాడు. డ్రెస్సింగ్ రూం వీడియోను బీసీసీఐ ట్విట్టర్‌లో పోస్టు చేసింది. పాక్‌తో మ్యాచ్‌లో అక్షర్ అద్భుతంగా ఫీల్డింగ్ చేశాడు. ఒక్క వికెట్ తీయడంతోపాటు ఒక క్యాచ్, రెండు రనౌట్‌లు చేశాడు. ఇమామ్ ఉల్ హక్‌ను డైరెక్ట్ త్రోతో రనౌట్ చేయడం మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది.

## పాండ్యా వాచ్ ఖరీదు రూ.7 కోట్లు



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఫిబ్రవరి 23న దుబాయ్‌లో భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత స్టార్ ఆటగాడు హార్దిక్ పాండ్యా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 8 ఓవర్లలో 31 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్ సందర్భంగా, హార్దిక్ ఒక ప్రత్యేకమైన, ఖరీదైన వాచ్ ధరించి కనిపించాడు. దానికి సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ గడియారం ఖరీదు కోట్లలో ఉంటుందని చెబుతున్నారు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా పాకిస్తాన్‌తో ధరించిన వాచ్ రిచర్డ్ మిల్లె రాసిన రాఫెల్ నాదల్ స్కెలిటన్ డయల్ ఎడిషన్. మీడియా నివేదికల ప్రకారం, ఈ గడియారం ధర భారతీయ రూపాయలలో దాదాపు రూ.7 కోట్లు. హార్దిక్ పాండ్యా ఇంత ఖరీదైన వాచ్ ధరించడం ఇదే మొదటిసారి కాదు. మ్యాచ్ సమయంలో హార్దిక్ ఈ వాచ్ ధరించి కనిపించగానే, అభిమానులు దాని ధర తెలుసుకోవాలని ఆసక్తిగా చూశారు. హార్దిక్ పాండ్యా తన విలాసవంతమైన జీవనశైలికి, ఖరీదైన గడియారాల పట్ల మక్కువ చూపిస్తాడని తెలిసిందే. ఇది కాకుండా, హార్దిక్ పాండ్యా దగ్గర చాలా లగ్జరీ వాచీలు కూడా ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో, పాకిస్తాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. పాక్ జట్టు ప్రారంభం చాలా సాధారణంగా ఉంది. రిజ్వాన్, సౌద్ షకీల్ భాగస్వామ్యం పాకిస్తాన్‌ను 200 దాటించింది. భారత బౌలర్లు అద్భుతంగా రాణించి మొత్తం పాకిస్తాన్ జట్టును 241 పరుగులకే ఆలౌట్ చేశారు.

### ప్రశాంత్‌నీల్ డైరెక్షన్‌లో

# ఊర్వశీ రౌతేలా ప్రత్యేక పాత్ర

## మొన్న బాబాయ్.. నేడు అబ్బాయ్‌తో నటన



గత కొద్ది రోజులుగా బాలీవుడ్ భామ ఊర్వశీ రౌతేలా పేరు మీడియాలో మారు మ్రోగిపోతోంది. నిజానికి ఊర్వశీ రౌతేలా టాలీవుడ్ లోకి 2023లో అడుగు పెట్టిన ఏడాదే 'వాల్తేర్ వీరయ్య'తో పాటు 'ఏజెంట్', 'బ్రో' , 'స్కంద' మూవీస్ లో స్పెషల్ సాంగ్ లో నర్తించి భారీ ఎత్తున సందడి చేసేసింది. అయితే అప్పటికే ఆమె 'బ్లాక్ రోజ్' అనే ద్విభాషా చిత్రం (తెలుగు, హిందీ)లో హీరోయిన్ గా నటించింది కానీ అదింకా విడుదలకు నోచుకోలేదు. ఇక బాలకృష్ణ సరసన ఏ ముహూర్తాన ఊర్వశీ రౌతేలా 'డాకు మహారాజ్'లో నటించిందో కానీ ఆమె ప్రతి కదలిక అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. ఆమెతో కలిసి బాలకృష్ణ వేసి స్టెప్పులు సోషల్ మీడియాలో పాజిటివ్ గానూ నెగెటివ్ గానూ కూడా వైరల్ అయ్యాయి. దానికి తోడు ఇటీవల ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కాగానే... ఆమె సన్నివేశాలను, పాటను తొలగించారనే ప్రచారం జరిగిపోయింది. కానీ అందులో నిజం లేదని తెలిసింది. అయితే... ఓటీటీలో వివిధ భాషల్లో స్ట్రీమింగ్ కాగానే ప్రేక్షకులు బ్రహ్మ రథం పట్టేస్తున్నారు. ఇది చాలదన్నట్టుగా ఇప్పుడు ఈ అందాల ముద్దుగుమ్మ జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ మూవీలోనూ ఓ కీలక పాత్ర పోషించబోతోందనే వార్త ఫిల్మ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ను దర్శకుడు ప్రశాంత్ నీల్ మొదలెట్టాడు. అందులో ఊర్వశీ నటిస్తోందని, వచ్చే షెడ్యూల్ లో ఆమె జాయిన్ అవుతుందని అంటున్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓల్ట్ కోల్ కతా బ్యాక్ డ్రాప్ లో కొన్ని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ మాస్ మూవీలో ఎన్టీయార్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తోంది. అలానే మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. వచ్చే యేడాది జనవరి 9న రాబోతున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. విశేషం ఏమంటే... 'వాల్తేర్ వీరయ్య, డాకు మహారాజ్' తర్వాత ఊర్వశీ రౌతేలాకు ఇది మూడో సంక్రాంతి మూవీ అవుతుంది.

# రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్

### ప్రభాస్‌కు నేను పెద్ద ఫ్యాన్ : మాళవిక మోహనన్

కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్దం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.





# వారే నా బెస్ట్ హీరోయిన్స్ : సమంత

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో బెస్ట్ హీరోయిన్ ఎవరో సమంత తెలిపారు. పార్వతీ తిరువోతు (ఉల్లొళుక్కు), సాయి పల్లవి (అమరన్), నజ్రియా (సూక్ష్మదర్శిని), అలియా భట్ (జిగ్రా), అనన్య పాండే (సీటీఆర్ఎల్), దివ్య ప్రభ (ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్). వీరంతా రాక్‌స్టార్స్. ఇంకెవరినైనా మర్చిపోయి ఉంటే మరో వీడియో చేసి చెబుతా అని సరదాగా సంభాషించారు. "నెగెటివ్ ఆలోచనలను అధిగమించడానికి ప్రత్యేకంగా చేసేదేమీ లేదని, రెగ్యులర్‌గా చేసే మెడిటేషన్ తదితర వాటి వల్ల నెగెటివిటీ దూరం అవుతుందనుకుంటున్నా" అని తెలిపారు. ఇటీవల కొన్ని రోజులు ఫోన్‌కు దూరంగా ఉన్నా. మొబైల్ లేకపోవడంతో మరో ప్రపంచంలో ఉన్నట్టు అనిపించింది. దానికి ఎంతగా అడిక్ట్ అయ్యామో అర్థమైంది" అని సమంత అన్నారు. ప్రస్తుతం సమంత 'రక్త బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని గత సంవత్సరం ప్రకటించారు. ఇప్పటిదాకా దానిపై మరో అప్‌డేట్ రాలేదు.


### డ్రాగన్ సినిమా చూసి

# కన్నీళ్లు వచ్చేశాయి : శంకర్




ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన రీసెంట్ మూవీ 'డ్రాగన్'. తాజాగా ఈ చిత్రాన్ని వీక్షించారు ప్రముఖ దర్శకుడు శంకర్. దీనిపై తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ పెట్టారు. ఈ సినిమా తనకెంతో నచ్చిందన్నారు. దర్శక నిర్మాతలతోపాటు నటీనటులను మెచ్చుకున్నారు. ఈ సినిమా తనని భావోద్వేగానికి గురిచేసిందని తెలిపారు. "డ్రాగన్.. ఓ మంచి కథా చిత్రం. కథను రచించిన తీరు అద్భుతంగా ఉంది. హ్యాట్సాఫ్ అశ్వత్ మారిముత్తు. సినిమాలోని పాత్రలన్నీ చూడచక్కగా ఉన్నాయి. పాత్రధారులంతా పరిపూర్ణంగా నటించారు. ప్రదీప్ రంగనాథన్ మరోసారి తనలోని నటుడిని మనకు పరిచయం చేశారు. రాఘవన్ పాత్రలో ఆయన నటన చాలా బాగుంది. మిస్కిన్, అనుపమ పరమేశ్వరన్, జార్జ్ మరియన్ పాత్రలు మన మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోతాయి. సినిమాలోని చివరి 20 నిమిషాలు నన్ను ఎంతగానో కదిలించాయి. ఆ సన్నివేశాలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నాను. మోసాలతో నిండిపోతున్న సమాజానికి ఇలాంటి సందేశాలు అవసరం. నిర్మాణసంస్థతోపాటు ఇతర టీమ్‌కు నా అభినందనలు" అని ఆయన రాసుకొచ్చారు. శంకర్ పోస్ట్‌పై ప్రదీప్ రంగనాథన్ స్పందించారు. "సర్.. నేను మీ సినిమాలు చూస్తూ పెరిగాను. ఒక అభిమానిగా ఎప్పటికీ మీనుంచి స్ఫూర్తి పొందుతుంటాను. మీనుంచి ఇలాంటి సందేశం వస్తుందని నేను ఎప్పుడూ ఊహించలేదు. దీనిని నేను నమ్మలేకపోతున్నా. నా సంతోషాన్ని మాటల్లో వర్ణించలేకపోతున్నా. థాంక్యూ సో మచ్ సర్" అని రిప్లై ఇచ్చారు. 'లవ్‌టుడే'తో అటు తమిళ, ఇటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటుడు ప్రదీప్ రంగనాథన్. ఆయన కథానాయకుడిగా అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించిన చిత్రమే 'డ్రాగన్'. అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ కీలకపాత్రలు పోషించారు. తెలుగులో ఇదే చిత్రాన్ని 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' పేరుతో విడుదల చేశారు. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ప్రదీప్ రంగనాథన్‌ను సినీప్రియులు మెచ్చుకుంటున్నారు. మరోవైపు, బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ సైతం ప్రదీప్‌ను మెచ్చుకున్నారు.

### బాలీవుడ్‌లో స్త్రీ పాత్రలకు తక్కువ ప్రాధాన్యత : కంగనా



డైరెక్టర్ అనురాజ్ బసు దర్శకత్వం వహించిన గ్యాంగ్ స్టర్ చిత్రంతో కంగనా బాలీవుడ్ తెరంగేట్రం చేసింది. ఇందులో ఆమె నటనకు ప్రసంసలు అందుకుంది. ఆ తర్వాత ఫ్యాషన్ సినిమాతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఈ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా జాతీయ అవార్డు అందుకుంది. హిందీలో క్వీన్, మణికర్ణక, తను వెడ్స్ మను వంటి చిత్రాలతో స్టార్ డమ్ అందుకుంది. తెలుగులో ప్రభాస్ నటించిన ఏక్ నిరంజన్ చిత్రంలో నటించింది కంగనా. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆమె నటించిన తను వెడ్స్ మను సినిమా రూ.100 కోట్లు దాటిన తొలి హీరోయిన్ సెంట్రిక్ సినిమాగా నిలిచింది. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టింది. ముక్కుసూటిగా మాట్లాడడంతో బాలీవుడ్ పెద్దలు ఆమెను దూరం పెట్టారు. ఆమెకు అవకాశాలు రాకుండా అడ్డుకున్నారు. దీంతో తనే నిర్మాతగా మారి సినిమాలను నిర్మిస్తుంది. ఇప్పుడు బీజేపీ పార్టీలో చేరింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్ లోని మండి నుంచి ఆమె ఎంపిగా పోటీ చేసి ఘన విజయం సాధించింది. తాజాగా బాలీవుడ్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది కంగనా. బాలీవుడ్ సినిమాల్లో వివాహబంధాన్ని తప్పుగా చూపిస్తున్నారని ఆమె అన్నారు. అంతే కాదు బాలీవుడ్ సినిమాల్లో స్త్రీల విలువను తగ్గించే సందర్భాలెన్నో చూశాను అని కంగనా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.



# ఢిల్లీలో రామ్‌చరణ్ షూటింగ్

### బర్త్‌డే సందర్భంగా టీజర్‌కు ప్లాన్

రామ్‌చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో ఓ స్పోర్ట్స్ డ్రామా సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా తాజాగా హైదరాబాద్‌లో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా చరణ దివ్యేందులపై క్రికెట్ నేపథ్య సన్నివేశాలు తెరకెక్కించారు. కాగా, తదుపరి షెడ్యూల్ మార్చి తొలి వారం నుంచి ఢిల్లీలో మొదలు కానుందని సమాచారం. ఆ షెడ్యూల్‌లో రామ్‌చరణ్‌తో పాటు ప్రధాన తారాగణంపై కుస్తీ నేపథ్య సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. కథ పరంగా ఈ సినిమాలో క్రికెట్, కుస్తీతోపాటు మరికొన్ని ఆటలకు ప్రాధాన్యముంది. చరణ్ దీంట్లో అందర్నీ ఆశ్చర్యపరిచేలా ఓ కొత్త క్యారెక్టరైజేషన్‌లో కనిపించనున్నారు. ఈ సినిమాకు 'పెద్ది' అనే పేరుతో పాటు మరో రెండు టైటిల్స్ పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా టైటిల్ టీజర్ విడుదలయ్యే అవకాశముంది. ఈ చిత్రానికి రెహమాన్ సంగీత దర్శకుడిగా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.



# సత్యభామ అంటే బామ్మ అనుకున్నావా!

"నా జీవితంలో జరిగిన రెండు ముఖ్యమైన విషయాలు ఇప్పుడు నన్ను వెంటాడుతున్నాయి" అంటోంది ఆనంది. మరి అవేంటి.. దాని వల్ల ఆమె జీవితం ఎలాంటి సమస్యల్లో చిక్కుకుంది.. వాటి నుంచి ఎలా బయటపడింది? తెలియాలంటే 'శివంగి' చూడాల్సిందే. ఆనంది టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని దేవరాజ్ భరణి ధరన్ తెరకెక్కించారు. పి.నరేశ్‌బాబు నిర్మించారు. వరలక్ష్మీ శరత్‌కుమార్, జాన్ విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా మార్చి 7న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. "సత్యభామ అంటే ఏదో చందమామ కథలు చెప్పే బామ్మ అనుకున్నావేమో. సత్యభామ రా.." అంటూ టీజర్ ఆఖర్లో ఆనంది చెప్పిన డైలాగ్ ఆకర్షణగా నిలిచింది.

### ఒకేసారి రెండు భాషాల్లో

# తొలి భారతీయ సినిమా

### యశ్‌కు మరో రికార్డు



కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత కన్నడ స్టార్ హీరో యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ టాక్సిక్. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ మూవీని ఒకేసారి రెండు భాషల్లో షూట్ చేయనున్నారు. టాక్సిక్‌ను కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో చిత్రీకరించనున్నారు. భారీ స్థాయిలో ఒకేసారి రెండు భాషల్లో తెరకెక్కుతున్న ఇండియన్ మూవీగా నిలువనుంది టాక్సిక్. యశ్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్బింగ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. లేడీ సూపర్ స్టార్ నయనతార, బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషి, తారా సుటారియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. బ్రదర్–సిస్టర్ కథతో 1970స్ గోవా, కర్ణాటక బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ లాంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ ప్రాజెక్టు తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. ఇప్పటికే మేకర్స్ వింటేజ్ టాక్సీ, రౌండప్ క్యాప్ పెట్టుకున్న యశ్ ఫ్రీ లుక్ విడుదల చేయగా సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463